ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థ (D.I.E.T) విశాఖపట్నం

# భీమిలి డైట్ సమాచార స్రవంతి

**Monthly e-Magazine**

సంపుటి 2 | సెప్టెంబరు 2023 | సంచిక 2

## జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక సంచిక






**District Institute of Education and Training**
**Bheemunipatnam, Visakhapatnam district.**

www.dietvsp.in




September 2023

## లోపలి పేజీలలో....


| | |
|---|---|
| ప్రిన్సిపాల్ సందేశం | 2 |
| సంపాదకీయం | 2 |
| ఉత్తమ ఉపాధ్యాయులను తయారుచేసేది ఎవరు | 3 |
| ఉపాధ్యాయ వృత్తి తన ప్రాభవాన్ని కోల్పోతుందా | 4 |
| భారతదేశం ఐబి పాఠ్యాంశాలు | 6 |
| డైట్ లో క్విట్ ఇండియా దినోత్సవం | 8 |
| ప్రపంచ అక్షరాస్యతా దినోత్సవం | 8 |
| హిందీ భాష దినోత్సవం | 10 |
| ప్రపంచ ఓజోన్ దినోత్సవం | 11 |
| ఆత్మ హత్యల నివారణ దినం | 12 |
| బాల గేయాలు | 17 |
| మన చిన సూరి పద్యాలు | 18 |
| కవితలు | 19 |
| డైట్ లో ఆదివాసి దినోత్సవం | 20 |
| ఛాత్రోపాధ్యాయుల ఇంటర్న్ షిప్ | 21 |
| డైట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు | 21 |
| A.W.P. & B వర్కుషాప్ | 22 |
| చేనేత దినోత్సవం డైట్ లో | 23 |
| డైట్ లో ప్రపంచ జానపద దినోత్సవం | 24 |
| తెలుగు భాష, క్రీడా దినోత్సవం | 24 |
| 2021-23 బ్యాచ్ ఫేర్వెల్ డే | 25 |
| చంద్రయాన్-2 విజయోత్సవం | 26 |
| మేలిమి వజ్రాలు మన ఆచార్యులు | 26 |
| The Journey to Moon | 29 |
| CCRT లో అధ్యాపకుడు త్రినాధరావు | 31 |


**Bheemili DIET**
**Samachara Sravanthi**
**Monthly News Letter**


### Editorial Board

Chief Editor
Sri. Sri. L. Sudhakar,
Principal

Editor & Making
Sri. Ravi Gotteti,
Lecturer in ICT & Phil.

**Members**

Smt. J. Madhavi,
Lecturer

Smt. M. Mahalakshmi
Lecturer

Sri. S. Thrinadha Rao
Lecturer

Kum. P. Meghana,
Student Teacher
Mr. P. Vishnu Vardhan,
Student Teacher
Kum. Chandrika,
Student Teacher
Kum. B. Pavani,
Student Teacher
Mr. P. Ananda Rao,
Student Teacher

Photographers:
Mr. V. Satwik,
Student Teacher
Kum. M. Mahalakshmi
Student Teacher

## ప్రిన్సిపాల్ సందేశం



ఉమ్మడి విశాఖపట్నం జిల్లా ఉపాధ్యాయులందరికీ టీచర్స్ డే శుభాకాంక్షలు భీమునిపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ ద్వారా అనేక వేల సంఖ్యలో ఉపాధ్యాయులు తయారు చేయబడ్డారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో అనేక మంది స్థిరపడ్డారు మా శిక్షణ సంస్థ నుంచి ఉపాధ్యాయ శిక్షణతో పాటు విలువలు నైతికత పొంది ఏలూరు లక్షల సంఖ్యలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు విద్యాసంస్థ లక్ష్యం ఉపాధ్యాయులను తయారు చేయడమే కాదు వారి ద్వారా వివేకవంతులైన బాధ్యతాయుతమైన రేపటి పౌరులు తయారు కావడంలో మార్గదర్శకత్వం చేయడం కూడా మా బాధ్యతే! అందుచేతనే ఉపాధ్యాయుల వృత్యంత శిక్షణ కార్యక్రమాలు కూడా డైట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతూ ఉంటుంది ఆగస్టు నెలలో ఫౌండేషన్ లెటర్స్ అండ్ న్యూమరసిపై జోనల్ స్థాయి జిల్లా రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఒకటి రెండు తరగతుల ఉపాధ్యాయులందరూ వీరు మరల 60 రోజుల శిక్షణ సర్టిఫికెట్ కోర్సును నిర్వహించవలసి ఉంటుంది ఈ విధంగా ఫౌండేషన్ స్థాయిలో విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను నైపుణ్యాలను బలపరచడానికి లక్ష్యంగా ఏర్పరచుకోవడం జరిగింది అటులనే త్వరలో అంగన్వాడీ కార్యకర్తలకు 120 రోజుల సర్టిఫికెట్ కోర్స్ నిర్వహించుట కొరకు కూడా డిఆర్పి లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంది.

2021-23 బ్యాచ్ ఛాత్రోపాధ్యాయులు తమ యొక్క రెండేళ్ల శిక్షణా కోర్సును పూర్తిచేసుకుని ఆగస్టు 23న రిలీజ్ అయ్యారు. టీచింగ్ పబ్లిక్ పరీక్షలు కూడా ఆగస్టు నెలాకర్లోనే పూర్తయ్యాయి, త్వరలో వారి చివరి సెమిస్టర్ పబ్లిక్ పరీక్షలు కూడా పూర్తయి రాబోయే డీఎస్సీ ఎంపికకు సిద్ధమవుతున్నారు. 2023-25 నూతన బ్యాచ్ అడ్మిషన్లు కూడా పూర్తయి 67 మంది ప్రవేశాలు పొందారు జిల్లా విద్యా శిక్షణ సంస్థలను బలోపేతం చేయడం కోసం విద్యాశాఖ త్వరలో భీమిలి డైట్లో అత్యధిక సౌకర్యాలతో రెసిడెన్షియల్ మోడ్ లో శిక్షణ నిర్వహించుటకు తగు వసతి సౌకర్యాలు కల్పించడం కోసం నూతన భవనాలు నిర్మించడం కోసం కార్యాచరణ త్వరలో ప్రారంభం కాబోతుంది.

ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా బడి పిల్లల ఆరోగ్యం శ్రేయస్సులపై మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం నిర్వహణపై విజయవాడలో ఆగస్టు 29న జరిగిన శిక్షణ కార్యక్రమంలో భీమిలి డైట్ నుండి అధ్యాపకురాలు పి. హరిణి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నం జిల్లాలో అమలను పర్యవేక్షణ చేయనున్నది. ...... ఎల్.సుధాకర్, ప్రిన్సిపాల్.

## సంపాదకుని మాట

మన జీవితంలో ఉపాధ్యాయులు లేని జీవితం ఊహించలేనిది. వారి ప్రభావం అనునిత్యం మనపై ఏదో ఒక సందర్భంలో కనిపిస్తూనే ఉంటుంది. ఇది ఇలా ఉండగా మనం స్కూల్లు లేదా కళాశాలలో ఉన్నప్పుడు కొందరు టీచర్లు మనకు పుసగుచ్చినట్లు అన్ని సబ్జెక్టులు అర్థమయ్యేలా చెబుతారు. మరికొందరు సబ్జెక్టు తప్ప ఇతర విషయాలను ఎక్కువగా చెబుతారు. ఇంకా కొందరు ఉపాధ్యాయులు పాఠాలతో పాటు జీవితంలోని ఆసక్తికరమైన విషయాలను చెబుతారు. అందుకే మన దేశంలో తల్లిదండ్రుల తర్వాత గురువులకే పెద్దపేట వేస్తూ ఉంటాం. గురువును సాక్షాత్తు దేవునితో సమానంగా గౌరవిస్తాం. ఎందుకంటే నేటి బాలలను రేపటి పౌరులుగా బాధ్యతాయుత వ్యక్తులుగా, బంగారు భవిష్యత్తుకు మార్గ నిర్దేశ కులుగా, ప్రగతి రథ సారథులుగా నిలిపే వారే మన ఉపాధ్యాయులు. ఇలాంటి టీచర్లందరినీ గుర్తించేందుకు ఉపాధ్యాయులను ప్రోత్సహించేందుకు తన జీవిత పర్యంతం విద్యకై, తత్వ సాధనకై, విలువల ఉపాధ్యాయ వృత్తికై, అవిరళ కృషిచేసిన శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినమును ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం 1975 నుండి నిర్వహిస్తోంది. నాటి నుండి దేశంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు విద్యాసంస్థలన్నీ ఉపాధ్యాయ దినోత్సవమును ఘనంగా నిర్వహించడం జరుగుతోంది. ఆ దినమున ఉపాధ్యాయ వృత్తిలో నేటి ప్రముఖులను గుర్తించి వారిని యథాశక్తి సత్కరించుకోవడం జరుగుతుంది. భారతదేశమంతా గర్వంగా ఆనందోత్సాహాలతో జరిగే గురుపూజోత్సవం సందర్భంలో మహోన్నత వ్యక్తిత్వ, మానసిక దార్శనిక, ఆధ్యాత్మిక, తత్వవేత్త ఆయన సర్వేపల్లికి, మన ఉపాధ్యాయులకు ఇస్తున్న గౌరవం ఇది. పాఠకులైన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. విశాఖపట్నం జిల్లా నుండి సెకండరీగ్రేడ్ టిచర్ డా. ఉమాగాంది జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక కావడం ఆనందించదగ్గ విషయం. ఆమెకు డైట్ తరపున అభినందనలు. టీచర్స్ డే సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అనేక వ్యాసాలు కవితలు కథలు పత్రికకు అందించి ఉన్నారు. వారందరకు ధన్యవాదములు. అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ తన కొడుకును ఎలా తీర్చిదిద్దాలో వివరిస్తూ ఉపాధ్యాయుడికి రాసిన లేఖ గురించి అందరికీ తెలిసే ఉంటుంది. అదే ప్రతి తల్లిదండ్రి ఆకాంక్ష. దాన్ని నెరవేరిస్తే ఉపాధ్యాయుని వృత్తిపరమైన ధర్మం శతశాతం నెరవేరినట్లే.

బాల్యదశలో గల విద్యార్థుల్లో ప్రకృతి, పర్యావరణం, దురాచారాలు, మూఢనమ్మకాలు, ఆచార వ్యవహారాలు మొదలైన అనేక అంశములపై అవగాహన కలిగించి, విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించే ఉద్దేశంతో కొత్త శీర్షిక 'బాలవినోదం' ప్రారంభించాలని ఆశిస్తున్నాం. ప్రదర్శన యోగ్యమైన చేతి బొమ్మలాటలు, లఘునాటికలు, ఏకపాత్రాభినయం, కథలు, కథానికలు, కార్టూన్లు మొదలగు ప్రక్రియల ద్వారా ఈ శీర్షిక నిర్వహించాలని భావిస్తున్నాం. ఉపాధ్యాయులు అధికారులు మేధావులు తమ రచనలను ఈ శీర్షిక కొరకు పంపించాల్సిందిగా కోరుతున్నాను. ......రవి గొట్టేటి. ఎడిటర్.

# ఉత్తమ ఉపాధ్యాయులను తయారుచేసేది ఎవరు?

నీతి, నిజాయితీ, నిబద్ధత, నిరాడంబరత, దార్శనికత, దయ, శాస్త్రీయత, బోధనా పటిమ, ప్రేమ, స్ఫురదృష్టి, సృజనాత్మకత... ఇలా ఎన్నో ఉత్తమ గుణాలు ఉంటాయి ఉత్తమ ఉపాధ్యాయులలో. అయితే ఉద్యోగంలోకి వచ్చిన మొదటి రోజు నుండే ఈ లక్షణాలన్నీ గురువులకు ఉంటాయా? మనకున్న లక్షణాలు practical దశలో ఎంతవరకూ నిలదొక్కుకోగలవో కొన్ని రోజులలోనే తెలిసిపోతుంది. అంతర్మధనం మొదలు కాని వారిని వదిలేసి, అంతర్మధనం మొదలైన వారి గురించి ఆలోచిద్దాం. విద్యావిధానం, విద్యాబోధన, అభ్యసన మొదలైన పదాలు క్రియాత్మకత వద్దకు వచ్చేసరికి చాలా మందికి అయోమయం అనిపిస్తుంది. కొందరు ఎప్పుడూ సులువుగా ఉండే ప్రవాహం వైపుకు జరిగి ప్రవాహంలో ఒదిగిపోతారు. ఇక కొందరు ఏమి చెయ్యాలో తెలియక సందిగ్ధంలో ఊగుతూనే ఉండిపోతారు. మనకు ఉపాధ్యాయ శిక్షణలో నేర్పిన విషయాలు పదే గుర్తుకు వస్తూ ఉంటాయి. కొత్తగా ఏమైనా నేర్చుకుంటేనే ఈ ఉధృత ప్రవాహానికి సమాధానం చెప్పగలం అనుకున్నవారు ఆధునిక సాంకేతికత విద్య వైపు మరలుతారు, కొందరు పుస్తకాలలో సమాధానాలు వెతుకుతారు. సరే, ఇపుడు మన ఎదురుగా ఎప్పుడూ తెరిచి ఉండే పుస్తకం, జ్ఞానాన్ని, ఆచరణ ద్వారా ఫలితాన్ని ఇవ్వగల సాధనం, జీవం కలిగిన ఒక అద్భుతం మన ఎదురుగానే ఉంటుందని చాలా మందిమి మర్చిపోతూ ఉంటాము. ఎవరా పుస్తకం? ఎవరా అద్భుతం? అవును. మీకు తట్టిన సమాధానం సరైనదే! విద్యార్థి/విద్యార్థిని (మనం ఇక నుండి అధ్యాయి అనే పదాన్ని వాడితే మెరుగేమో. జెండర్ పరంగా కూడా న్యూట్రల్ గా ఉంటుంది) ని మించిన గురువు గురువు (అదే విధంగా స్వాధ్యాయి అన్న పదం వాడితే మంచిది కావచ్చు) లకు ఉండరు. విద్యార్థుల నుండి నేర్చుకునే వారే అత్యుత్తమ గురువుగా మార్పు చెందుతారు. స్వాధ్యాయి, అధ్యాయి మధ్య ఉండే సంబంధం విద్యాభ్యాసానికి ముఖ్యమని నమ్మిన నేపధ్యంలో విలసిల్లే విద్య అద్భుతాలను సృష్టిస్తుంది.

కొన్ని ఉదాహరణలు చూద్దాం:

(మనం రోజూ తరగతిగదిలో, మన పాఠశాలలో చూసే ఉదాహరణలే. కానీ తేడా ఎక్కడ ఉంటుంది? స్వాధ్యాయి, అధ్యాయి కలిసి ఆ సమస్యను చూసే తీరు, పరిష్కరించే విధానం దగ్గరే తేడా ఉంటుంది).

1. ఒక అధ్యాయికి చదవడం, రాయడం రాదు. ఐదో తరగతికి వచ్చేసినా, పదో తరగతికి వచ్చేసినా అదే పరిస్థితి.

2. ఒక అధ్యాయి విపరీతమైన క్రమశిక్షణా రాహిత్యం కల వ్యక్తి. తరగతి గది ఆ అధ్యాయి వల్ల రోజూ బోధనాభ్యసన ప్రక్రియకు భంగం కలుగుతూ ఉంటుంది.

3. ఒక అధ్యాయి మానసిక వైకల్యం కల వ్యక్తి. తన చుట్టూ జరిగే చాలా విషయాలను అర్థం చేసుకుని, తదనుగుణంగా ప్రవర్తించలేని వ్యక్తి.

4. ఒక అధ్యాయి శారీరక వైకల్యం కల వ్యక్తి. తరగతి గదిలో, పాఠశాలలో వివక్షను ఎదుర్కొంటూ, క్రుంగిపోతున్న వ్యక్తి.

5. ఒక అధ్యాయి ఎన్ని సార్లు చెప్పినా మర్చిపోతుంది. శ్రమించేతత్వం ఉన్నా తన సమస్య ఏమిటో అర్థం చేసుకోలేక వేదనతో ఉన్న వ్యక్తి.

6. ఒక అధ్యాయి క్రూర ప్రవృత్తి కల వ్యక్తి. తోటి విద్యార్థులను, చుట్టుప్రక్కల కనపడే జీవజాతులను హింసించే అలవాటు కల వ్యక్తి.

ఈ ఆరు ఉదాహరణలు ప్రతి పాఠశాలలో ఉండే ఉంటాయి. కానీ ఈ సమస్యలను పరిష్కరించడానికి మనం ఎటువంటి చర్యలు తీసుకున్నాం అన్నదాని పై మన స్వాధ్యాయి వైఖరి ఆధారపడి ఉంటుంది. ఈ సమస్యలకు మీరైతే ఏమి చేస్తారో ఇక్కడ రాసి చూడండి. ఆచరించ వీలున్న పరిష్కారాలను, మీ సఫల గాధలను అందరితో పంచుకోండి.

.... *విజయభాను కోటే*,
స్వాధ్యాయి, హ్యుటగాజీ ఎక్స్పర్ట్,
మండల పరిషత్ ప్రాథమిక మోడల్ పాఠశాల,
సంతపాలెం, చినగదిలి మండలం,
విశాఖపట్నం.



బడి, బాధ్యత, భవిష్యత్తును సమాజానికి పరిచయం చేస్తున్న
మా పాఠకులైన గురువులకు
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

# ఉపాధ్యాయ వృత్తి తన ప్రకాశాన్ని కోల్పోతోందా?



సూర్య ప్రకాష్ సుసర్ల

నా వ్యక్తిగత, మరియు చూసిన అనుభవాలను మీతో పంచుకోవాలను కుంటున్నాను. నేను ఒక పాఠశాల లో బోధిస్తున్నప్పుడు, స్కూల్ టైమింగ్ తర్వాత తన బిడ్డకు కొన్ని ప్రత్యేక మార్గదర్శకత్వం ఇవ్వమని ఒక విద్యార్థి తల్లి నన్ను అభ్యర్థించారు. తనకు మంచి టీచర్ దొరకడం లేదని, అందరూ కేవలం పుస్తకాలనే వల్లవేస్తున్నారని ఆమె వేడుకుంది. పిల్లవాడు దానితో సంతృప్తి చెందడంలేదు. ఒక నిత్య విద్యార్థిగా కుడా ఆమెతో ఏకీభవించాను, ఎందుకంటే వాడు నాకు ఇష్టమైన విద్యార్థులలో ఒకడు. చాలాసార్లు వాని సందేహాలు నన్ను నేను ఇంటిగ్రేట్ చేసుకోవడానికి ఎంతో సహాయపడింది. రెండు రోజుల తర్వాత భవిష్యత్తులో నీవు ఏమి కావాలని అనుకుంటున్నావు అని ఆ విద్యార్థిని అడిగాను, అతను ఫిజిక్స్ ప్రొఫెసర్ కావాలనుకుంటున్నాడని నాకు చెప్పాడు. దానికి సంతోషించి విద్యార్థికి మంచి మార్గదర్శకత్వం ఇచ్చాను. మరియు అతని ఆలోచనను మనసారా అభినందించాను. మరుసటి రోజు నుండి అతను మా ఈవినింగ్ క్లాస్‌కి రావడం మానేసాడు. ఎందుకు రావడం మానేశావు అని అడిగితే "అమ్మా అతనికి కొత్త ట్యూషన్ ఏర్పాటు చేసిందని" నాకు తెలియజేశాడు. ఆ తర్వాత ఆమె మా ప్రిన్సిపాల్‌కి కూడా ఫిర్యాదు చేసిందని విన్నాను - అఖిల్ మా పిల్లలను టీచర్‌గా అవ్వమని తప్పుదారి పట్టిస్తున్నాడని ప్రిన్సిపాల్‌కి ఫిర్యాదు చేసింది. ఇదీ నేటి భారతంలో జరుగుతున్న విడ్డూరం. తల్లి తండ్రులకు మంచి ఉపాధ్యాయులు కావాలి, కానీ వారు తమ అత్యంత తెలివైన, అత్యంత కుతూహలంతో ఉన్న బిడ్డను ఆ అభిరుచిని వెంబడించనివ్వరు. వారికి కేవలం ఇంజనీర్లు, డాక్టర్లు మాత్రమే కావాలి. అమెరికాలో స్థిరపడాలి. B.Sc / M.Sc / P.Hd .. అన్నీ వ్యర్థమే .

ఒక చిన్న దృష్టాంతము

ఒక విద్యార్థి 10.వ తరగతిలో 93% సాధించాడు, ఆ పాఠశాలలో (విద్యార్థులు 5000 కంటే ఎక్కువ) 8 మంది విద్యార్థులు 93% కంటే ఎక్కువ సంపాదించారు.

ఒక విద్యార్థి 12.వ. తరగతిలో 95% స్కోర్ చేసాడు, అదే పాఠశాలలో (కేరళ స్టేట్ బోర్డ్ కానీ CBSE పాఠ్యపుస్తకాలతో) 5-6 మంది అమ్మాయిలు అంతకంటే ఎక్కువ స్కోరు సాధించారు.

మెకానికల్ ఇంజినీరింగ్ తర్వాత, ఒక విద్యార్థి ఫిజిక్స్ టీచర్ అయ్యాడు. ఎందుకంటే ఆ విద్యార్థి కావాలనుకున్నాడు. ఈ వింత నిర్ణయం వల్ల వాళ్ళ అమ్మ అస్సలు ఒప్పుకోలేదు. లక్షల జీతం వదులుకుని ఈ పిచ్చి ఏమిటి అని పెద్ద గొడవ చేసిందంట.

కానీ ఆ గొప్ప పాఠశాల నుండి ఆ ఒక విద్యార్థి తప్ప మరో 2 మంది విద్యార్థులు మాత్రమే ఉపాధ్యాయ వృత్తిని కొనసాగించారు - వారు 10వ తరగతిలో 80-85% మరియు 12వ తరగతిలో 85% కంటే తక్కువ మార్కులు సాధించారు. ఇప్పుడు వారు ఒక కార్పోరేట్ పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు.

అంటే , వాళ్ళు స్టూడెంట్‌గా ఉన్నప్పుడు బాగా నేర్చుకోలేదు. అక్కడ రూట్ (పునాది) బలహీనంగా ఉంది. ఇప్పుడు వారు ఏమి చేస్తున్నారు - కేవలం టెక్స్ట్ నుండి ఏదో ఒకదానిని కంఠస్తము చేసి బోధించడం. ఫలితం కుడా అలానే వుంటుంది. సబ్జెక్ట్ కాన్సెప్ట్ 1%, మార్కులు 99%.

టీచర్" ప్రపంచంలోనే "బోధించు" అంటే "గురువు" అని అర్థం, అతను మెరుగైన విద్యావంతులైన ప్రపంచం కోసం ఇతరులకు అనుభవం, జ్ఞానం మరియు నైపుణ్యాలను పంచుకుంటాడు.

విలాసవంతమైన కెరీర్‌తో పాటు, ఉపాధ్యాయ వృత్తికి చాలా తేడా మరియు అనేక ప్రాముఖ్యతలు ఉన్నాయి. భారతదేశంలో, ఉపాధ్యాయులు ప్రత్యామ్నాయ తల్లిదండ్రుల పాత్రను పోషిస్తున్నందున ఉపాధ్యాయులను దేశ నిర్మాతలుగా పరిగణిస్తారు. ఉపాధ్యాయులు మాత్రమే విద్యార్థుల ఎదుగుదల, నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను సులభతరం చేయగలరు. ఎవరో బాగా చెప్పారు కాని ఆ పాత్రను మనం సమర్థవంతంగా పోషిస్తున్నామా ?

సరే, టీచింగ్ ప్రొఫెషన్ అంటే ఏమిటో మనందరికీ తెలుసు. అయినప్పటికీ, ఉపాధ్యాయ వృత్తికి ఉన్న ప్రాముఖ్యత గురించి మనం తెలుసుకోవాలి. టీచింగ్ ప్రొఫెషన్ ద్వారా మెరుగైన పే స్కేల్ సంపాదించవచ్చు. సెలవులు ఎంజాయ్ చెయ్యవచ్చా? దీనితోపాటు రకరకాల వ్యాపారాలు కుడా చేసుకోవచ్చా?

ఉపాధ్యాయులుగా విద్యార్థులను చదువుల పట్ల అంకితభావంతో, కెరీర్‌పై మక్కువ చూపేలా ప్రోత్సహిస్తున్నామా? ఆత్మవిమర్శ చేసుకుందాం.

టీచింగ్ అనేది ఒక వృత్తి మరియు విద్యార్థులకు మరింత సామర్థ్యాన్ని కలిగి ఉండేలా చేయడానికి, గౌరవం, భాగస్వామ్యం, నైతిక విలువలు మరియు సంస్కృతుల వంటి జీవితం గురించి కూడా ముఖ్యమైన పాఠాలను నేర్పేవిధానం.

వృత్తిపరమైన బోధనకు నైతికత, విలువలు చాలా ముఖ్యమైనవి. అధ్యాపకులుగా, మన విద్యార్థులందరికీ సురక్షితమైన సమగ్రమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించడం మన బాధ్యత. దీనర్థం ప్రతి విద్యార్థిని గౌరవంగా మరియు నిష్పక్షపాతంగా పరిగణించడం, వైవిధ్యంతో కూడిన మరియు అవగాహనను

పెంపొందించే పాఠ్యాంశాలను భోదించడం. అదనంగా, వారి నైతిక ప్రవర్తనను జీవితంలో నైతికత మరియు విలువల యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు బోధించే బాధ్యతను తీసుకోవాలి . ఇందులో నిజాయితీ, చిత్తశుద్ధి మరియు సానుభూతి గురించి బోధించడంతోపాటు, విద్యార్థులు క్రిటికల్ థింకింగ్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయడంలో సహాయపడటం, వారు ఇంటర్నెట్ సమాచారంతో అవగాహనతో కూడిన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు ప్రపంచంలో సానుకూల చర్య తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది.
అంతిమంగా, విద్యార్థులు తమ ప్రపంచంలో సానుకూల ప్రభావం చూపడానికి సిద్ధంగా ఉన్న బాధ్యతాయుతమైన మరియు నైతిక పౌరులుగా మారడంలో సహాయం చేయడమే లక్ష్యం.
నైతిక విలువలు- అవి ఏమైనప్పటికీ- మనం ఆలోచించే, చెప్పే మరియు చేసే ప్రతిదానికి ఒక దృశ్య రూపాన్నిఇస్తాయి. ఆ విలువలు ఆలోచనా ప్రక్రియలు, వ్యక్తుల మధ్య కమ్యూనికేషన్ మరియు సంస్కృతి ప్రసారానికి హేతువును అందిస్తాయి. నైతిక విలువలు అనేవి ఎప్పటికి మరణించవు. కేవలం మరుగున పడిపోతాయి అంతే.

ముఖ్యంగా, పిల్లలు-ఆ విలువలను నేర్చుకోవాలి. అందుకు బోధన అవసరం. గురువు తప్పక ఉండాలి. వాటిని తదుపరి తరాల తరువాతి తరాలకు అందించ గలగడానికి దోహద పడతాయి. విద్యా వ్యవస్థ యొక్క నైతిక విలువలను మార్చడం, ఆ వ్యవస్థ యొక్క ఉత్పత్తులైన విద్యార్థుల నాణ్యతనుప్రశ్నిస్తుంది. ఒక తల్లి తండ్రిగా, నా పిల్లల చదువు గురించి, ఆ విద్య యొక్క నైతిక విలువల నాణ్యత గురించి నేను ఆందోళన చెందుతున్నాను. మెరుగైన నైతిక విలువలు ఎందుకు కొరవడుతున్నాయి? నైతికత, అనైతికత – నాణ్యత – నైపుణ్యము ఎంతవరకు ప్రస్తుతం మనలో ప్రతిబింబిస్తున్నాయి? ఒక గొప్ప మేధావిని తాయారు చేసే పాఠశాల కార్ఖానా లో నైపుణ్యలేని పనివాని చేతిలో తయ్యారయ్యే ఉత్పత్తులను ఎంతవరకు విశ్వసనీయం?
నైతిక విలువలు అన్ని స్థాయిల బోధనతో విడదీయరాని విధంగా అనుసంధానించబడి ఉండాలి. ఒక విద్యార్థి తన గురువుని ఇలా అడిగాడు "నా జీవితంలో ఉపయోగకరమైనది మీరు నాకు ఏమి నేర్పించగలరు"? మన విద్యార్థి కుడా ఇదే ప్రశ్న వేస్తె మన దగ్గర ఉన్న సమాధానం ఏమిటి? నిజాయితీగా ఒప్పుకుంటున్నాను నా దగ్గర సమాధానం లేదు. విద్యార్థి వ్యక్తిత్వం ఏ జాతి రాయిలోను అమర్చబడలేదు. కేవలం పదును పెట్టడం లోనే ఉంది. అంటే గురువు విద్యార్థి ఇద్దరు కీలకమైన పనిముట్లే.
"దీపం తన జ్వాలలో తానే కాలిపోతే తప్ప మరొక దీపాన్ని వెలిగించదు, ఉపాధ్యాయుడు నిరంతరంగా నేర్చుకునే వ్యక్తి అయితే తప్ప బోధించలేడు".
చివరికి, ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం కాదని, ఉపాధ్యాయ వృత్తి అనేది మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడమే.కేవలం టీచర్‌గా ఉండటం చాలా సులభం. కానీ అందరికీ ఇష్టమైనదిగా ఉండటం చాలా క్లిష్టం చాలాముఖ్యం. విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి లక్ష్యసాధనకు ఉపాధ్యాయులు స్ఫూర్తినివ్వాలి. ప్రేరణ పొందిన ఉపాధ్యాయుడు రోల్ మోడల్‌లను ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులను ప్రేరేపించగలడు. కాబట్టి మన యువతను సరైన దిశలో నడిపించడంలో మరియు వారి కలను సాకారం చేయడంలో టీచింగ్ ప్రొఫెషనల్ కీలక పాత్ర పోషిస్తారు అని సగర్వంగా చెప్పగలిగిన రోజే నిజమైన ఉపాద్యాయ దినోత్సవం. మూలాలు బలంగా ఉండాలి కాని, కాండం కాదు.











# భారతదేశంలోని IB పాఠ్యాంశాలు విద్యా రంగాన్ని ఎలా మారుస్తున్నాయి?

మీ పిల్లలను మరొక పాఠశాలకు మార్చడం గురించి ఆలోచించేటప్పుడు చేయవలసిన ముఖ్యమైన విషయం ఏమిటంటే మీ పిల్లల అవసరాలను పరిగణనలోకి తీసుకోవడం. వారికి ఇబ్బంది కలిగించే సబ్జెక్ట్స్ లో అదనపు సహాయం అవసరమా? మీ బిడ్డ అవగాహనా లేమితో పోరాడుతున్నారా? వారి ప్రస్తుత పా ఠశాలలో ఎలాంటి ఆటంకాలు ఉన్నాయా? మీరు ఈ ప్రశ్నలలో దేనికైనా అవును అని సమాధానమిస్తే, మీరు మీ పిల్లలను అంతర్జాతీయ బాకలారియాట్ పాఠశాలలో జాయిన్ చెయ్యడానికి అవకాశంగా పరిగణించాలనుకోవచ్చు.

భారతదేశంలోని IB పాఠ్యాంశాలు బాగా గౌరవించబడిన, ఉన్నత-స్థాయి ఉన్నత పాఠశాల పాఠ్యాంశాలు, ఇది కఠినమైన మరియు సవాలుగా ఉంటుంది. ఈ కార్యక్రమం ఛాలెంజ్ కు భయపడని విద్యార్థులకు బాగా సరిపోతుంది, కానీ నెమ్మదిగా పని చేయాల్సిన విద్యార్థులకు కూడా ప్రోత్సహిస్తుంది. IB పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలు IB విద్యార్థులను వారు చేసిన కృషి మరియు అంకితభావానికి గుర్తిస్తాయి. IB తరగతులు, పరీక్షలు తీసుకునే విద్యార్థులు ఉన్నత పాఠశాల కంటే విశ్వవిద్యాలయ అనుభవం కోసం సిద్ధమవుతున్నారు. ఇది మరింత సమతుల్యమైన పాఠ్యాంశాలను మరియు మరింత కఠినమైన కోర్సులను అందించడం ద్వారా కుటుంబానికి మరిన్ని ఉన్నతమైన ఎంపికలను అందించే పాఠ్యాంశం. IB కోర్సులను ఇంటర్నేషనల్ బాకలారియాట్ పర్యవేక్షిస్తుంది. ఈ గ్లోబల్ ఆర్గనైజేషన్ అనేక డిప్లొమా ప్రోగ్రామ్‌లను అందిస్తుంది. వారు ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్, మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్ మరియు డిప్లొమా ప్రోగ్రామ్‌లను అందిస్తారు. ఈ కార్యక్రమాలు ఒకదానికొకటి సారూప్యంగా ఉంటాయి మరియు అవి ప్రారంభించబడిన విధానంలో విభిన్నంగా ఉంటాయి. 1960ల చివరలో స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో అభివృద్ధి చేయబడింది మరియు త్వరలో భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలకు విస్తరించింది. తరగతులు తీసుకునే మిడిల్ స్కూల్ విద్యార్థులు పరీక్ష రాయవలసి ఉంటుంది, కానీ హైస్కూల్ విద్యార్థులు పరీక్ష రాయాల్సిన అవసరం లేదు. పాఠ్యాంశాలు భాషలు, సైన్స్, గణితం మరియు మానవీయ శాస్త్రాలతో సహా వివిధ అంశాలను బోధిస్తాయి. భవిష్యత్తులో కళాశాలకు హాజరు కావాలని భావించే సంపూర్ణమైన విద్యార్థులను అభివృద్ధి చేయడమే లక్ష్యం.

భారతదేశంలో IB పాఠ్యప్రణాళికను ప్రత్యేకమైనదిగా గుర్తిస్తుంది.

ఈ పాఠ్యాంశం విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి ఉద్దేశించబడింది, ఇది విద్యార్థి కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలు కల్పిస్తుంది. ఈ పాఠ్యాంశాలు కొంచెం కష్టతరమైనప్పటికీ, ఇది విద్యార్థికి వివిధ విషయాలలో గొప్ప పునాదిని ఇస్తుంది మరియు విద్యార్థులు వారి బలహీనతలను మెరుగుపరుచుకుంటూ వారి బలాలపై దృష్టి పెట్టేలా చేస్తుంది. భారతదేశంలోని IB పాఠ్యప్రణాళిక విద్యార్థి వారు ఏమి చేయాలనుకుంటున్నారో నిర్ణయించుకోవడానికి మరియు ఆ రంగంలో ఉన్నత విద్యను అభ్యసించడానికి అనుమతిస్తుంది మరియు వారికి మంచి ప్రారంభాన్ని ఇస్తుంది. IB ఒక గొప్ప పరిశోధనాత్మకమైన పాఠ్యాంశం. ఇది అన్ని వయసుల విద్యార్థులకు గొప్ప కార్యక్రమం.

IB కోర్సులు చాలా నిర్మాణాత్మకంగా ఉంటాయి. విద్యార్థులందరూ థియరీ ఆఫ్ నాలెడ్జ్ (TOK) తీసుకోవాలి, అక్కడ వారు నీతి యొక్క ప్రాథమిక సూత్రాలను నేర్చుకోవచ్చు. IB సిలబస్‌లో ఒక కోర్సులో ఉత్తీర్ణత సాధించడానికి మార్కులు అవసరం లేదు, కానీ ఇది విద్యార్థులను మరింత విమర్శనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహిస్తుంది. ఎక్స్‌టెండెడ్ ఎస్సే (EA) విద్యార్థులు దాదాపు 5,500 పదాలు వ్రాస్తున్నప్పుడు వారు పాఠశాలలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవిత సమస్యకు అన్వయించమని ప్రోత్సహిస్తుంది. ఈ జ్ఞానం యొక్క అనువర్తనం పాఠశాల నుండి మాత్రమే కాకుండా వాస్తవ ప్రపంచంలో నేర్చుకోవడంలో వారికి సహాయపడుతుంది.

విద్యలో సమతుల్యతను కనుగొనడం

IB విద్యార్థి క్రీడలు మరియు క్లబ్ కార్యకలాపాలను బ్యాలెన్స్ చేస్తాడు, డిబేటింగ్ పట్ల మక్కువ కలిగి ఉంటాడు మరియు ఇంగ్లీష్ మరియు గణితంలో సగటు కంటే ఎక్కువ గ్రేడ్‌లను కలిగి ఉన్నాడు, సమతుల్య అధ్యయన అలవాటు, సమర్థవంతమైన సమయ-నిర్వహణ నైపుణ్యాలు, పని పట్ల సానుకూల దృక్పథం మరియు సామర్థ్యాన్ని కలిగి ఉన్నట్లు గమనించబడింది. ఒత్తిడిని అదిగమించండం ద్వారా విద్యార్థి త్వరితగతిన నేర్చుకునే వ్యక్తిగా మరియు స్వతంత్ర కార్యకర్తగా చూపబడతాడు. ఫలితంగా, అతను గొప్ప అధ్యయన నైపుణ్యాలను మరియు మంచి పని నీతిని ప్రదర్శిస్తాడు.

IB పాఠ్యప్రణాళిక అనేది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన పాఠ్యాంశం, ఇది విద్యార్థి యొక్క సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి పెట్టడానికి ప్రత్యేకంగా అభివృద్ధి చేయబడింది. ఇది వారి మనస్సులను విస్తరిస్తుంది, ప్రపంచ సమాజంలో అనుభవాన్ని పొందేందుకు వారికి ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుంది. భారతదేశంలోని IB పాఠ్యప్రణాళిక విద్యార్థులకు సరైన సాధనాలను అందించడం ద్వారా రేపటి నాయకులుగా అభివృద్ధి చెందడానికి సహాయపడుతుంది మరియు వారి మార్గాలను జ్వలింపజేయడానికి మరియు జీవిత సవాళ్ల ద్వారా నావిగేట్ చేయడానికి వారికి సహాయం చేస్తుంది. IB కోర్సులు పోల్చదగిన పాఠశాల ప్రోగ్రామ్ కంటే మరింత తీవ్రంగా ఉండేలా రూపొందించబడిందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.

ఇది మూడు విద్యా కార్యక్రమాలతో రూపొందించబడిన అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన పాఠశాల వ్యవస్థ:

i. PYP: ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ (కిండర్ గార్టెన్ నుండి 5వ తరగతి వరకు).

ii. MYP: మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్ (6వ తరగతి నుండి 10వ తరగతి వరకు).

iii. DP: డిప్లొమా ప్రోగ్రామ్ (11వ తరగతి నుండి 12వ తరగతి వరకు).

ప్రైమరీ ఇయర్స్ ప్రోగ్రామ్ (PYP)లోని సబ్జెక్టులు:

1. భాష
2. సామాజిక అధ్యయనాలు
3. గణితం
4. సైన్స్ అండ్ టెక్నాలజీ
5. కళలు
6. వ్యక్తిగత, సామాజిక మరియు శారీరక విద్య

మిడిల్ ఇయర్స్ ప్రోగ్రామ్ (MYP)లోని సబ్జెక్టులు:

1. 1వ భాష
2. 2వ భాష
3. హ్యూమానిటీస్ (చరిత్ర మరియు భూగోళశాస్త్రం)
4. సైన్సెస్ (బయాలజీ, కెమిస్ట్రీ & ఫిజిక్స్)
5. గణితం (సంఖ్య, బీజగణితం, జ్యామితి, గణాంకాలు మరియు వివిక్త గణితం)
6. కళలు (విజువల్ ఆర్ట్స్ మరియు పెర్ఫార్మింగ్ ఆర్ట్స్)
7. శారీరక విద్య
8. సాంకేతికత (కంప్యూటర్లు)

DP విద్యార్థులు కింది ఆరు 'సబ్జెక్ట్ గ్రూప్‌ల' నుండి ఒక్కో సబ్జెక్ట్‌ని ఎంచుకుంటారు:

గ్రూప్ 1: మొదటి భాష (ఇంగ్లీష్)

గ్రూప్ 2: సెకండ్ లాంగ్వేజ్ (ఫ్రెంచ్, హిందీ మొదలైనవి).

గ్రూప్ 3: వ్యక్తులు మరియు సమాజాలు (చరిత్ర, ఆర్థిక శాస్త్రం, వ్యాపారం మరియు నిర్వహణ మొదలైనవి).

గ్రూప్ 4: సైన్సెస్ (బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ మరియు ఎన్విరాన్‌మెంటల్ సిస్టమ్స్).

గ్రూప్ 5: గణితం మరియు కంప్యూటర్ సైన్స్.

గ్రూప్ 6: ఎలెక్టివ్స్ (విజువల్ ఆర్ట్స్ లేదా గ్రూప్స్ 3, 4 లేదా 5 నుండి రెండవ సబ్జెక్ట్).

అదనంగా, DP విద్యార్థులందరూ తప్పనిసరిగా థియరీ ఆఫ్ నాలెడ్జ్ (TOK) అనే రెండు సంవత్సరాల కోర్సును తప్పనిసరిగా అభ్యసించాలి; విస్తరించిన వ్యాసాన్ని (EE) రూపొందించడానికి పని చేయండి; మరియు సృజనాత్మకత, చర్య మరియు సేవ (CAS)లో పాల్గొనండి.

.......Surya Prakash Susarla






## డైట్ లో క్విట్ ఇండియా.. ప్రజలే నాయకులుగా ముందుండి నడిపిన తుది స్వాతంత్ర పోరాటం

వ్యాపారం కోసం భారత దేశానికి వచ్చిన ఆంగ్లేయులు.. నాటి స్వదేశీ సంస్థానాధీశుల మధ్య అనైక్యతను సొమ్ము చేసుకుని రాజ్యాధికారం చేపట్టారు. దాదాపు 200 ఏళ్లు దేశాన్ని పట్టిపీడించుకుతిన్నారు. భరతమాతకు విముక్తి కోసం ఎందరో మహాత్ములు తమ సర్వస్వాన్ని అర్పించారు. అనేక ఉద్యమాలతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించారు. అటువంటి ఉద్యమాల్లో ముఖ్యమైంది క్విట్ ఇండియా. గాంధీజీ నాయకత్వంలో చేపట్టిన ఈ ఉద్యమం. స్వరాజ్యం సాధించాలన్న భారతీయుల ఆకాంక్షను బలంగా చాటి చెప్పిందన్నారు. క్విట్ ఇండియా 1942 ఆగస్టు 9న బొంబాయి, పుణె, అహ్మదాబాద్‌లలో లక్షలాది మంది వీధుల్లోకి వచ్చి పోలీసులతో ఘర్షణలకు దిగారు. మర్నాడు ఆగస్టు 10 ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్, బిహార్‌లలో నిరసనలు పెల్లుబికాయి. కాన్పూర్, పాట్నా, వారణాసి, అలహాబాద్‌లలో ప్రజలు హర్తాళ్లు, ప్రదర్శనలు జరిపారు. తరవాత దేశమంతటా పల్లెలు, పట్టణాలకు ఉద్యమం వ్యాపించింది. ప్రజలు స్వచ్ఛందంగా సత్యాగ్రహాలు చేశారు. సెప్టెంబరు మధ్యనాటికల్లా పోలీసు స్టేషన్లు, కోర్టులు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు జరిగాయి. నగరాల్లో ఫ్యాక్టరీ కార్మికులు విధులకు దూరంగా ఉండిపోయారు. విద్యార్థులు పాఠశాలలను, కళాశాలలను వదలి ఉద్యమంలో మమేకమయ్యారు.




ప్రపంచ దేశాల్లో అక్షరాస్యతలో ముందున్న అయిదు దేశాల పేర్లు చెప్పగలరా? అని అడిగితే... మొదట ఎవరైనా అమెరికా, బ్రిటన్ ఇలా చెప్పడం మొదలుపెడతారు. ఎందుకంటే అవే ప్రపంచంలో ధనిక దేశాలుగా, బలమైన రాజ్యాలుగా పేరుపొందాయి. నిజానికి ప్రపంచంలో ధనిక దేశాలు లేదా అత్యధిక జనాభా కలిగిన దేశాలేవి అక్షరాస్యతలో ముందుస్థానంలో లేవు. అతి చిన్నదేశాలు అత్యధిక అక్షరాస్యతను సాధించి మొదటి అయిదు స్థానాల్లో నిలిచాయి. ఫిన్ లాండ్ మొదటి స్థానంలో ఉండగా, నార్వే, ఐస్లాండ్, డెన్మార్క్, స్వీడన్ దేశాలు తరువాతి స్థానాలను వరుసగా సాధించాయి. స్విట్జర్లాండ్ ఆరో స్థానాన్ని, అమెరికా ఏడవ స్థానాలతో సరిపెట్టు కున్నాయి. ఇక ఫ్రాన్స్ 12, బ్రిటన్ 17వ స్థానాల్లో ఉన్నాయి. మనదేశం ఈ దరిదాపుల్లో ఎక్కడా లేదు. అంతెందుకు అతి చిన్న దేశాలైన లక్సమ్ బర్గ్, అజర్ బైజాన్, అండోరా వంటివి కూడా వందశాతం అక్షరాస్యతను సాధించాయి. సంప్రదాయకంగా

భాషను ఉపయోగించేందుకు అవసరమైన చదవటం, రాయటం, వినటం, మాట్లాడటం అనే నాలుగు ప్రాథమికాంశాలు తెలుసుకోవటాన్నే అక్షరాస్యత అనవచ్చు. అయితే.. రాయడం, చదవటం మాత్రమే అక్షరాస్యత కాదనీ, గౌరవం, అవకాశాలు, అభివృద్ధి గురించి చెప్పడమే నిజమైన అక్షరాస్యత అని కొంతమంది పెద్దలు చెబుతుంటారు. ప్రపంచం అన్నిరంగాల్లో ముందుకు సాగేందుకు విద్య, విజ్ఞానం ఎంతో అవసరం. ఉన్నతమైన జీవనానికి ఇవి ఎంతో ముఖ్యం. ప్రతి యేడాది సెప్టెంబర్ 8వ తేదీని "అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం" గా జరుపుకోవడం ఆనవాయితీ. 1965 వ సంవత్సరం, నవంబర్ 17వ తేదీన యునెస్కో సభ్యదేశాల విద్యాశాఖా మంత్రుల మహాసభ అనంతరం. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం ప్రకటించబడింది. ఆ తరువాత 1966 వ సంవత్సరం నుండి ప్రతి యేడాదీ క్రమం తప్పకుండా జరుపుకుంటున్నాం. ప్రపంచంలోని కొన్ని దేశాలు అన్ని రకాలుగా వెనుబడి ఉండటానికి నిరక్షరాస్యత ముఖ్య కారణంగా చెప్పవచ్చు. అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే... అక్షరాస్యతను వ్యక్తులు మరియు సంఘాలకు అందించటం. ఇది పిల్లల్లో విద్యపైనేగాకుండా, వయోజన విద్యమీద కేంద్రీకరించబడుతుంది.




అదలా ఉంటే, ఐక్య రాజ్య సమితి విద్యా, విజ్ఞాన (శాస్త్రీయ) మరియు సాంస్కృతిక సంస్థ (యునెస్కో), ఐక్యరాజ్యసమితికి చెందిన ఒక ప్రధాన అంగము. ఇది ఓ ప్రత్యేక సంస్థ కూడా. దీనిని 1945 లో స్థాపించారు. ఈ సంస్థ తన క్రియాశీల కార్యక్రమాలలో శాంతి, రక్షణలకు తోడ్పాటునందించటమేగాక... అంతర్జాతీయ సహకారంతో విద్య, విజ్ఞానం, సాంస్కృతిక పరిరక్షణ కోసం పాటుపడుతుంది.

193 మంది సభ్యులు, ఆరుగురు అసోసియేట్ సభ్యులు కలిగిన యునెస్కో ప్రధాన కేంద్రం ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఉంది. దీని ప్రధాన అంగాలు మూడు. వాటిలో మొదటిది తన పాలసీ తయారీ కోసం, రెండవది అధికార చెలామణి కోసం, మూడవది దైనందిన కార్యక్రమాల కోసం పాటుపడుతాయి. యునెస్కో తన తన కార్యక్రమాలను 5 రంగాలలో నిర్వహిస్తుంది, అవేంటంటే... విద్య, ప్రకృతి విజ్ఞానం, సామాజిక మరియు మానవ శాస్త్రాలు, సంస్కృతి, మరియు కమ్యూనికేషన్లు మరియు ఇన్ఫర్మేషన్. యునెస్కో, విద్య ద్వారా "అంతర్జాతీయ నాయకత్వం" కొరకు అవకాశాల కల్పనలో తన వంతు కృషి చేస్తుంది. దీని ప్రధాన ఉద్దేశ్యం... వివిధ దేశాలలో విద్యావిధానలను క్రమబద్ధీకరించడం, ట్రైనింగ్ రీసెర్చ్‌లు చేపట్టడం. యునెస్కో ప్రజా ప్రకటనలిచ్చి, ప్రజలను చైతన్యవంతం చేస్తుంది. సాంస్కృతిక మరియు శాస్త్రీయ ఉద్దేశ్యాలు కలిగిన ప్రాజెక్టులను చేపడుతుంది. "భావ వ్యక్తీకరణ స్వాతంత్ర్యాన్ని, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని ప్రోత్సహిస్తుంది. మీడియా ద్వారా, సాంస్కృతిక భిన్నత్వాలను తెలియజేసి, రాజకీయ సిద్ధాంతాలను తయారు చేయడం. వివిధ ఈవెంట్‌లను ప్రోత్సహించడం లాంటివి చేస్తుంది. కాగా, యునెస్కో 1990 సంవత్సరాన్ని అక్షరాస్యతా సంవత్సరంగా ప్రకటించింది కుడా. ఇక ఐక్యరాజ్య సమితి అయితే 2003-2012 దశాబ్దాన్ని అక్షరాస్యతా దశాబ్దంగా ప్రకటించింది. "లిటరసీ ఫర్ ఆల్, వాయిస్ ఫర్ ఆల్, లెర్నింగ్ ఫర్ ఆల్" అనే అంశాల్ని ఈ దశాబ్ది లక్ష్యంగా నిర్దేశించింది. ఆ సంగతలా పక్కనబెడితే... ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోలిస్తే అక్షరాస్యత విషయంలో భారతదేశం అగాథంలో వున్నట్లే చెప్పవచ్చు. ఈ మాత్రమైనా మనదేశ అక్షరాస్యత ఉందంటే దానికి కారణం కొన్ని రాష్ట్రాలు అక్షరాస్యతను సాధించటంలో ముందుండటం తప్ప మరోటి కాదు. బీహార్, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు సగటు అక్షరాస్యతా శాతానికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. మొత్తం మీద ప్రపంచ నిరక్షరాస్యుల్లో సగం మంది మనదేశంలోనే ఉండటం విచారకరం. 2023 సంవత్సర థీమ్ "ప్రపంచ పరివర్తన్ కోసం అక్షరాస్యతను ప్రోత్సహించడం, స్థిరమైన మరియు శాంతియుతమైన సమాజానికి పునాది నిర్మించడం" అని ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లవుతోంది. 1947లో మన దేశ అక్షరాస్యతా శాతం కేవలం 12. ఇప్పుడు 77.7 శాతం. 2001 ఇది 60.47 శాతంగా ఉండేది. వందశాతం సాధించడానికి ఇంకా ఎన్నేళ్లు పడుతుందో తెలియదు. ప్రపంచంలో ప్రతి ముగ్గురు నిరక్షరాస్యులలో ఒకరు కచ్చితంగా భారతదేశంలో ఉన్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. 2005 లెక్కల ప్రకారం 127 దేశాల జాబితాలో అక్షరాస్యతలో భారత్ 106 వస్థానంలో నిలిచింది. 2017లో 105 వ స్థానానికి వచ్చింది. పన్నెండేళ్ల కాలంలో అక్షరాస్యత శాతంలో పెద్దగా మార్పు రాకపోవడం శోచనీయం. **ముందున్న కేరళ:** మనదేశంలో అక్షరాస్యతలో ముందున్న రాష్ట్రం కేరళ. గతేడాది లెక్కల ప్రకారం కేరళ 96.2 శాతం అక్షరాస్యతను సాధించింది. వందశాతం సాధించే దిశగా దూసుకుపోతోంది. 2016-20 మధ్య కాలంలో లక్షమందికి పైగా ప్రజలను అక్షరాస్యులను చేసి రికార్డు సాధించింది. వీరందరూ కూడా అట్టడుగు వర్గాలకు చెందినవారే. మత్స్యకారులు, ఉపాధి కార్మికులు, వారి కుటుంబాలను ఎంపిక చేసుకుని వారందరినీ అక్షరాస్యులుగా చేసింది. **తెలుగు రాష్ట్రాలెక్కడ?:** నేషనల్ శాంపిల్ సర్వే 2017-18 ప్రకారం ఆంధ్రప్రదేశ్లో 66.4 శాతం మంది అక్షరాస్యులు ఉండగా, తెలంగాణాలో 72.8 శాతం మంది ఉన్నట్టు గుర్తించారు.

..... రవి గొట్టేటి.




**హిందీ భాషా దినోత్సవం ను ప్రతి సంవత్సరం సెప్టెంబరు 14 న జరుపు కుంటారు. భారత జాతీయోద్యమంలో అఖిల భారతాన్ని జాగృతం చేసి, ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాష ఆనాడు దోహద పడినందున గాంధీజీ స్ఫూర్తితో 1949 సెప్టెంబరు 14న రాజ్యాంగంలోని 351 వ అధికరణం 8వ షెడ్యూల్‌లో హిందీని కేంద్ర ప్రభుత్వ అధికార భాషగా గుర్తిస్తూ పొందుపరిచారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఈ రోజున హిందీ భాషా దినోత్సవమును జరుపుకుంటారు.** దేశ అధికార భాషగా హిందీని స్వీకరించినందుకు గుర్తుగా.. ప్రతి సంవత్సరం హిందీ దివస్ లేదా జాతీయ హిందీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. హిందీ భాష ప్రాముఖ్యతను హైలైట్ చేసేందుకు దీనిని నిర్వహిస్తారు. అయితే ఈ హిందీ దివస్ గురించి మరిన్ని ఇంట్రెస్టింగ్ విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం. దేవనాగరి లిపిలో **ఉన్న హిందీ భాషను సెప్టెంబర్ 14, 1949 న భారతదేశ అధికారిక భాషగా స్వీకరించారు. మొదటి హిందీ దివస్ సెప్టెంబర్ 14, 1953 న నిర్వహించారు.**

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14 న హిందీని దేశ అధికార భాషగా స్వీకరించినందుకు గుర్తుగా హిందీ దివస్ లేదా జాతీయ హిందీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 1977లో ఐక్యరాజ్యసమితిలో హిందీలో ప్రసంగం చేయడం గమనార్హం. భాష పట్ల ఆయన తన మద్దతును ఇలా తెలియజేశారు. అందుకే ఈరోజు హిందీ భాష ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. యువ తరాలను హిందీ మాట్లాడేలా ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా హజారీ ప్రసాద్ ద్వివేది, కాకా కలేల్కర్, మైథిలీ శరణ్ గుప్త్, సేఠ్ గోవింద్ దాస్‌లతో పాటు హిందీని రెండు అధికారిక భాషలలో ఒకటిగా మార్చడానికి కృషి చేసిన బెయోహర్ రాజేంద్ర సింహా జన్మదినాన్ని కూడా ఈ రోజు సూచిస్తుంది. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇతర విద్యాసంస్థలు హిందీ దివాస్‌ను పురస్కరించుకుని బహుళ కార్యక్రమాలను నిర్వహిస్తాయి. భాషని ప్రోత్సహించడానికి, ప్రపంచవ్యాప్తంగా దాని గురించి అవగాహన కల్పించడానికి.. అన్ని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా ఈ దినోత్సవాన్ని పాటిస్తాయి.

2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశంలో 43.6 శాతం మంది ప్రజలు హిందీ మాట్లాడతారని గుర్తించారు. మాండరిన్, ఇంగ్లీష్ తర్వాత.. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే మూడవ భాష హిందీ. భారతదేశంలోనే కాదు, పాకిస్తాన్, నేపాల్, బంగ్లాదేశ్, USA, UK, జర్మనీ, న్యూజిలాండ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఉగాండా, గయానా, సురినామ్, ట్రినిడాడ్, మారిషస్, దక్షిణాఫ్రికాతో సహా అనేక ఇతర దేశాలలో హిందీని మాట్లాడతారు. ఇంగ్లీష్‌లా కాకుండా.. హిందీ భాషలోని ప్రతి వర్ణమాలకూ ప్రత్యేకమైన, స్వతంత్ర ధ్వని ఉంటుంది. హిందీ పదాలు వ్రాసిన విధంగా ఖచ్చితంగా మాట్లాడతాము. హిందీని నేర్చుకోవడానికి సులభమైన భాషగా వర్ణిస్తారు. ముఖ్యంగా ఆంగ్ల భాష ఇప్పుడు తరచుగా ఉపయోగించే అనేక పదాలు.. హిందీ పదాలనుంచి స్వీకరించినవే. అవతార్, బందన్న, డింగీ, గురు, యోగా, జంగిల్, ఖాకీ, కర్మ, లూట్, మంత్రం, నిర్వాణ, పైజామా, సోర్బెట్, టైఫూన్ వంటి పదాలు హిందీ నుంచి తీసుకున్న కొన్ని ఇంగ్లీష్ పదాలకు ఉదాహరణలు.

*... పి. శ్రీనివాసరావు, జి.ప.ఉ.పాఠశాల, వేపగుంట, విశాఖపట్నం జిల్లా.*




**సూర్యుడి తీవ్రమైన ఎండల నుంచి భూమిని కాపాడేది ఓజోన్ పొరే. ఆ పొరను కాపాడుకోవడం మన అందరి బాధ్యత. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16 న ప్రపంచ ఓజోన్ దినోత్సవం జరుపుకుంటాం.** సూర్యుడి ఎండ వల్లే ఈ భూమిపై ప్రకృతి గమనం సాగుతోంది. ఐతే... సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాలు (ultraviolet rays) భూమిపై నేరుగా పడితే సకల జీవరాశి మనుగడకు ప్రమాదమే. అలా జరగకుండా మనందర్నీ కాపాడుతోంది భూమి చుట్టూ వాతావరణంలో ఆవహించి ఉన్న ఓజోన్ పొర (ozone layer). 1975 లో అంటార్కిటికా (Antarctica) ప్రాంతంలో ఓజోన్ పొర దెబ్బతినడాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. నానాటికీ అది పలుచన అవుతూ... 1987 నాటికి తీవ్రంగా దెబ్బతింది. మనుషులు చేసే చర్యల వల్ల ఉత్పత్తి అవుతున్న ప్రమాదకర వాయువులు, రసాయనాలే ఓజోన్ పొరను దెబ్బతీశాయని గుర్తించారు. మరి దాన్ని రక్షించుకునేందుకు ఏటా సెప్టెంబర్ 16 న ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం (World ozone day) ను నిర్వహిస్తున్నాయి.

ఓజోన్ పొరను దెబ్బతీస్తున్న 100 రకాల ఉత్పత్తులను వాడకుండా చేసేందుకు ప్రపంచ దేశాల మధ్య మాంట్రియల్ ప్రోటోకాల్ అనే ఒప్పందం సెప్టెంబర్ 16, 1987న కుదిరింది. అప్పటి నుంచి ఏటా సెప్టెంబర్ 16 న ఓజోన్ పొరను ఎలా కాపాడాలనే అంశంపై ప్రపంచ దేశాలు అవగాహన కలిగిస్తున్నాయి. అందులో భాగంగా మనం ఏం చేస్తే ఓజోన్ పొరను కాపాడగలమో తెలుసుకుందాం. మీకు దగ్గర్లో ఉన్న వస్తువులనే వాడండి. చుట్టుపక్కల లభించే వాటినే కొనుక్కోండి. దాని వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది. దూరంలో ఉన్న వాటికోసం ఆర్డర్ ఇస్తే రవాణా, డెలివరీ వల్ల వాహనాల నుంచి చాలా కాలుష్యం వస్తుంది. అది ఓజోన్‌కు ప్రమాదకరం. వీలైనంతవరకూ సేంద్రియ ఉత్పత్తులు (organic products) వాడితే ఓజోన్‌ను కాపాడిన వాళ్లం అవుతాం.

**శక్తి-సమర్థవంతమైన సాంకేతికత:**

మనం వాడే చాలా వస్తువులు కాలుష్యాన్ని పెంచుతూ ఉంటాయి. వాటి స్థానంలో కొత్తగా వచ్చే, పర్యవరణ హిత వస్తువులను కొనాలి. తద్వారా చాలా వరకూ కాలుష్యాన్ని తగ్గించగలం. ఏసీల వాడకాన్ని తగ్గించి.. కిటికీలు తెరిస్తే... అది ఓజోన్‌కు మేలు. ఫిలమెంట్ బల్బుల స్థానంలో లెడ్ (LED) బల్బులు వాడాలి. ఇలాంటి చర్యలు ఓజోన్‌కు మేలు చేస్తాయి.


**రసాయనాలను తగ్గిద్దాం:**

మన ఇళ్లు, బాత్‌రూంలు, కిచెన్ వంటి వాటిలో క్లీన్ చేసే ఉత్పత్తుల్లో చాలా వరకూ కృత్రిమ, రసాయనాలతో తయారయ్యేవే. వాటి బదులు పర్యావరణానికి మేలు చేసే, తక్కువ రసాయనాలతో తయారుచేసినవి వాడటం మేలు. HCFCs, CFCs బదులు, ప్రోపేన్, బ్యూటేన్ వంటి హైడ్రోకార్బన్స్‌తో తయారైనవి వాడటం వల్ల ఓజోన్‌ను కాపాడగలం. మన ఇళ్లలో తడి చెత్త, పొడి చెత్త ఉంటుంది. తడి చెత్తను తిరిగి ఎరువుగా మార్చవచ్చు. దాన్ని చెత్త బుట్టలో పారేయకుండా, ఇంటి పెరట్లో ఓ గొయ్యి తవ్వి అందులో వేస్తే 90 రోజుల్లో అది మొక్కల ఎరువుగా మారుతుంది. ఆ ఎరువుతో మొక్కలు చాలా వేగంగా పెరుగుతాయి. దీని వల్ల మనం పర్యావరణాన్ని కాపాడినట్లు అవుతుంది. మొక్కలకూ సేంద్రియ ఎరువు లభిస్తుంది.

**రెడ్యూస్, రిసైకిల్, రీయూజ్:**

పాలిథిన్ కవర్లు, బాటిల్స్, ఫుడ్ ప్యాకేజింగ్, స్ట్రాలు ఇలా ఒకసారి వాడి పారేసే (single use and throw) వాటి వాడకం ఎంత తగ్గిస్తే ఓజోన్‌కు అంత మేలు. షాపింగ్‌కి వెళ్లినప్పుడు జనపనారతో తయారయ్యే బ్యాగులను వెంట తీసుకెళ్తే... పాలిథిన్ కవర్ల వాడకం తగ్గి, పర్యావరణానికి హాని తగ్గుతుంది.. బయటకు వెళ్లినప్పుడు షాపుల్లో మినరల్ వాటర్ బాటిళ్లు కొనే బదులు.. సొంతంగా ఇంటి నుంచి బాటిల్ వాటర్ తీసుకెళ్తే... ప్లాస్టిక్ వాడకం చాలా వరకూ తగ్గుతుంది. ఓజోన్‌ను మనం కాపాడితే, అది మనల్ని కాపాడుతుంది. ఇది మనందరి బాధ్యత. కలసికట్టుగా కృషి చేస్తేనే ఈ భూమి పది కాలాలపాటూ పచ్చగా ఉంటుంది. ఆ దిశగా మనం చేపట్టే ప్రతి చర్యా, తీసుకునే ప్రతి నిర్ణయమూ సమస్త జీవరాశికీ మేలు చేస్తుంది.

...... డి. నరశింహ మూర్తి, ZPHS, ఇస్లాం పేట,
పెదగంట్యాడ మండలం, విశాఖ జిల్లా.




మానసిక ఒత్తిడి.. చాలా మంది తమ జీవితంలో ఆర్థిక సమస్యలు, కుటుంబ కలహాలు, అక్రమ సంబంధాలు, దీర్ఘకాలిక మానసిక ఒత్తిళ్లు, ప్రేమలో విఫలమవడం లేదా తీవ్ర అనారోగ్యం లాంటి పరిస్థితుల్లో చాలా మంది తమ ప్రాణాలను తీసుకుంటున్నారని తెలిసింది. మగాళ్లే ఎక్కువ.. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో మగవారి సంఖ్యే ఎక్కువగా ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గణంకాలు చెబుతున్నాయి. వారి లెక్కల ప్రకారం మగవారు 13.5 శాతం మంది సూసైడ్ చేసుకుంటుండగా, ఆడవారం 7.7 శాతం మంది సూసైడ్ చేసుకుంటున్నారని తేలింది. ఆత్యహత్యల రేటు ప్రతి ఏడాది పెరుగుతూ వస్తోంది. పెళ్లి కాలేదని, పరీక్షల్లో తప్పామని, ఎంసెట్ ర్యాంక్ రాలేదని, వరకట్న వేధింపులని... ఇలా ఎన్నో కారణాలతో అనేక మంది ఆత్యహత్యకు పాల్పడుతున్నారు. వీరిలో కొంతమంది చనిపోవడానికి కొన్ని రోజులు లేదా నెలల ముందు మానసిక వేదనకు గురవుతారు. వారిలో చాలా మంది డిప్రెషన్ తో బాధపడుతుంటారు. మీ స్నేహితుల్లోనే ఎవరైనా నకిలీ చిరునవ్వుతో మీ ముందు నిల్చుని ఉండొచ్చు... కానీ వారి గుండెల్లో మెలిపెడుతున్న బాధ మీకు కనిపించదు. ఆ బాధతోనే కొన్ని రోజుల పాటూ తమలో తామే మధన పడి వారు ఆత్మహత్యకు పాల్పడుతారు. అయితే మానసిక వైద్యనిపుణులు మాత్రం కొన్ని లక్షణాల ద్వారా డిప్రెషన్ బారిన పడిన వారిని, ఆత్మహత్యా చేసుకోవాలనే ఆలోచన కలవారిని ముందే కనిపెట్టి తగిన కౌన్సిలింగ్, చికిత్స ద్వారా వారిని ఆరోగ్య వంతులుగా మార్చొచ్చని చెబుతున్నారు.




ప్రతిఏడాది సెప్టెంబర్ 10న 'వరల్డ్ సూసైడ్ ప్రివెన్షన్ డే' ను ప్రపంచమంతా జరుపుకుంటుంది. ఆత్మహత్యలను నిరోధించడానికి అవసరమయ్యే అవగాహనను ప్రజల్లో కల్పించడానికే ఈ ప్రత్యేక దినాన్ని ఏర్పాటు చేశారు. మానసిక వైద్యులు చెబుతున్నదాని ప్రకారం లక్షణాలు ఇలా ఉంటాయి. ఆత్మహత్యకు ప్రధాన కారణం డిప్రెషన్. ఇది కలగడానికి కారణాలు మనిషి మనిషికి వేరువేరుగా ఉండొచ్చు. కానీ లక్షణాలు మాత్రం అందరిలో ఒకేలా ఉంటాయి. ఒక మనిషిలో డిప్రెషన్ కలిగేందుకు జన్యువులు కూడా ముఖ్యపాత్ర వహిస్తాయి. విటమిన్ బి12, విటమిన్ డి విటమిన్ల లోపాలు కూడా డిప్రెషన్ తో అనుసంధానమై ఉంటాయి. డయాబెటిస్, హైపోథైరాయిడిజం, హెచ్ ఐవీ, పార్కిన్సన్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు కూడా డిప్రెషన్ కలిగేందుకు కారణం కావచ్చు.

**డిప్రెషన్ కారణంగా ఆత్మహత్య చేసుకోవాలనుకునే ఆలోచనలు కలుగుతాయి. వారి లక్షణాలు ముఖ్యంగా ఇలా ఉండొచ్చు...**

1. నిద్రలేమితో బాధపడవచ్చు. అర్ధరాత్రి కూడా నిద్రపోకుండా ఇటూ అటూ తిరుగుతుండడం చేయచ్చు.
2. ఆహారం తినేప్పుడు చాలా తక్కువగా తినడం, తినడానికి ఆసక్తి చూపించకపోవడం లేదా అతిగా తినడం
3. తమకు తాము హానిచేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు.
4. ఎలాంటి పని చేయకపోయినా అలసిపోయినట్టు ఫీలవ్వడం
5. ప్రతి చిన్న విషయానికి విసిగిపోవడం
6. తనకు సాయం చేసేందుకు ఎవరూ లేరని పదేపదే అంటుంటారు.
7. నలుగురిలో ఉన్న కూడా కలవరు. ఒంటరిగా ఉండేందుకు ఇష్టపడతారు.
8. నిత్యం ఏదో లోకంలో ఉన్నట్టు ప్రవర్తిస్తారు.

**మనమెలా సాయం చేయొచ్చు...**

మన చుట్టూ ఉన్న బంధువుల్లో లేదా స్నేహితుల్లో మార్పును మనం ఇట్టే కనిపెట్టచ్చు. అలాంటి వారిలో పై లక్షణాలు కూడా కనిపిస్తున్నాయేమో గమనించాలి. అయితే వారితో నేరుగా 'డిప్రెషన్ గా ఉందా' అంటూ అడిగేయకూడదు. వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకునే ప్రయత్నం చేస్తూ, లక్షణాలు అడిగి తెలుసుకోవాలి. మీరు ఎక్కువ మాట్లాడకుండా, ఎదుటివారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలి. గుండెలోని బాధ, ఫీలింగ్స్ ను చెప్పుకుంటే వారికి నిజంగా తేలికగా అనిపిస్తుంది. మీకు పైన చెప్పిన లక్షణాలు బలంగా కనిపిస్తే... అతడిని ఒప్పించి మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇప్పించవచ్చు. అవసరమైతే మందులు కూడా రాస్తారు.

**'నేనున్నాను' అని చెప్పాల్సిన బాధ్యతను గుర్తు చేసే రోజు**

**'నాకెవరున్నారు' ఆత్మహత్య చేసుకోవాలనుకున్న వారికి వచ్చే మొదటి ఆలోచన అది. 'నాకెవరూ లేరు' అనిపించడం 'ఈ సమస్య నుంచి**

**నన్నెవరూ బయటపడేయలేరు' అనిపించడం 'ఈ సమస్య వల్ల నాతో ఉన్నవాళ్లంతా నాకు లేకుండా పోతారు' అనిపించడం 'నాకు ఎవరైనా తోడుంటే ఈ బాధ నుంచి బయటపడగలను' అనిపించడం ప్రతి ఒక్కరికి ఎప్పుడో ఒకసారి అనిపిస్తుంది. ఎప్పుడో ఒకసారి అనిపిస్తే నష్టం లేదు.**

**ఎప్పుడూ అనిపిస్తేనే ప్రమాదం. ఎప్పుడూ అనిపించేవారు గమనిస్తే తెలిసిపోతారు. అలాంటి వారికి 'నేనున్నాను' అని చెప్పాల్సిన బాధ్యతను గుర్తు చేసే రోజు ఇది. ముఖ్యంగా ఇంట్లో ప్రతి ఒక్కరూ 'నీకు నేనున్నాను' అని భరోసా ఇచ్చుకోవాల్సిన రోజు. కుటుంబసభ్యుల బలమే ఆత్మహత్యకు ప్రధాన విరుగుడు. ఆ సంగతిని గ్రహించాల్సిన రోజు కూడా ఇది.**

భార్గవి మధ్య వయసు గృహిణి. ఉద్యోగం చేసే భర్త, కాలేజీలకు వెళ్లే ఇద్దరు పిల్లలు ఉన్నారు. రోజంతా ఇంటి పనుల్లో ఉంటుంది. ఎవరికి ఏ అవసరం వచ్చినా క్షణాల్లో అమర్చుతుంది. చీకూ చింత చిన్న కుటుంబం. కానీ ఓ రోజు భార్గవి బాత్రూమ్‌లో రక్తపు మడుగులో పడి ఉంది. ఆసుపత్రిలో చేర్చారు. మణికట్టు కోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది. కోలుకున్న భార్గవి 'నా కెవరున్నారు' అన్న మాటలకు భర్త, పిల్లలు ఆశ్చర్యపోయారు..

సంజయ్ ఇంజినీరింగ్ చేస్తున్నాడు. ఆలస్యంగా నిద్రలేస్తున్నాడు. అడిగితే ఆకలి లేదంటున్నాడు. పిల్లాడికి ఈ మధ్య బద్ధకం ఎక్కువైంది అనుకుంది తల్లి. అదే మాట గట్టిగా అరిచి చెప్పాడు తండ్రి. మరుసటి రోజు ఉరి వేసుకుంటూ కనిపించిన కొడుకును చూసి అదేమని అడిగితే 'ఎందుకు బతకాలి' అని అడిగాడు. ఆ మాటలకు తల్లడిల్లిపోయారు తల్లిదండ్రులు.

భార్గవి కుటుంబంలో పిల్లలు కాలేజీ చదువు అయిపోగానే ఫోన్లో ఉంటారు. భర్త ఇంట్లోనూ ఆఫీసు పని చేసుకుంటూ ఉంటాడు. అదేపనిగా స్నేహితులతో మాట్లాడతాడు. కానీ, భార్య స్థితి ఏంటో పట్టించుకోడు. తలనొప్పి, నీరసం అని చెప్పినా 'మామూలేగా' అనేస్తాడు. 'ఎవరూ నన్ను పట్టించుకోరు' అనే ఆలోచనతో చావే శరణ్యం అనుకుంది భార్గవి. సంజయ్ ప్రేమ విఫలమై, చదువులో ఫెయిల్ అయిన కారణంగా జీవితాన్ని చాలించాలనుకున్నాడనే విషయాన్ని తల్లిదండ్రులు తమ లోకంలో ఉండి పసిగట్టలేకపోయారు.

'పన్నెండేళ్ల పిల్లల స్థాయి నుంచి వృద్ధుల వరకు ఆత్మహత్యల సంఖ్య ఏడాదికేడాది పెరుగుతూనే ఉందంటు'న్నారు మనస్తత్వనిపుణులు. "కుటుంబంలో ఎవరైనా ఆత్మహత్యకు సంబంధించిన మాటలు మాట్లాడం, బాధపడటం చూసినప్పుడు అసలు పట్టించుకోరు. వారి భావాలను చాలా చిన్నగా చేసి చూస్తారు. 80–90 శాతం జనం ఇలాగే ఆలోచిస్తారు'

- మాట్లాడే మాటల్లో ఎక్కువ శాతం **నెగిటివ్** గా ఆలోచిస్తారు. 'నాకంటూ ఏవీ లేవు, ఎవరూ లేరు, ఏం చేసినా మంచి జరగదు..' అంటూ ప్రతికూల వాతావరణాన్ని వెదుక్కుంటూ ఉంటారు.
- ఆత్మహత్య చేసుకోవాలనుకునే వారు పదే పదే 'చచ్చిపోతాను' అని చెబుతున్నా 'వీళ్లేదో బెదిరించడానికి ఇలాగే చెబుతారులే. వీళ్లకంత ధైర్యం ఎక్కడిది?' అనుకుంటారు ఇతరులు. దాంతో వీరు తమ మాటకు విలువ లేదని అహం దెబ్బతిని ఆత్మహత్య చేసుకోవాలనుకుంటారు.
- ఇంకో రకం వారు ఎదుటివారిలో మార్పు కోసం ఆత్మహత్యను వాడతారు. నేను చచ్చిపోతాను అనే ఆలోచన ఎదుటివారికి తెలిస్తే వారిలో మార్పు వస్తుందనుకుంటారు. ఆ విషయాన్ని గ్రహించకపోతే అంతకు తెగిస్తారు.

**మాటలకరువు**

అసలు కుటుంబ సభ్యుల మధ్య మాటలే కరువయ్యాయి. ఫోన్‌లోనే జీవిస్తున్నారు సమయానికి తినడం, నిద్రపోవడం ఇవి శరీరానికి ఆరోగ్యాన్నిస్తాయి. ఉల్లాసపు మాటలు, ఉత్సాహపు కబుర్లే మనసును ఆహ్లాదంగా ఉంచుతాయి

**పాజిటివ్ ఆలోచనా ధోరణి ఉన్నవాళ్లలోనే ఎక్కువ**

నెగిటివ్ ఆలోచనలు చేసేవారిలోనే ఆత్మహత్య చేసుకోవాలనే భావన ఉంటుందని అంతా అనుకుంటాం. కానీ, అన్ని విషయాల్లోనూ సానుకూల దృక్పధంతో ఉన్నవారు ఎప్పుడైనా ప్రతికూల పరిస్థితి ఎదురైతే 'ఇక అయిపోయింది నా జీవితం. ఎప్పటికీ తేరుకోలేను' అనే ఆలోచన వచ్చి జీవితాన్ని ముగించుకోవాలనుకుంటారు. 'పాజిటివ్‌గా ఉండే నేను నెగిటివ్ జీవితాన్ని భరించలేను' అనే ఆలోచన చేస్తారు. ఇలాంటి వారిలో కొన్ని సిగ్నల్స్‌ని కనిపిస్తాయి.

**కీలకమైన సిగ్నల్స్.. గుర్తించండి**

సాదా సీదాగా కాకుండా వారి మనసు లోతుల్లోనుంచి వచ్చే భావనలా గుర్తించాలి. 'నేను ఏదైనా చేయగలను' అనే మనిషి 'ఏమీ చేయలేను, నేను వేస్ట్' అన్నప్పుడు వెంటనే అలెర్ట్ అవ్వాలి. అవి ఎలాంటివంటే..

- అభిరుచులను, ఆసక్తులు వదిలేయడం
- ఇష్టమైన పనులు చేయకపోవడం
- ఇష్టమైన మాటలు మాట్లాడకపోవడం
- ఒంటరిగా ఉండాలనుకోవడం
- చేసే పని మీద దృష్టి పెట్టకపోవడం
- బయటకు వెళ్లేందుకు ఇష్టపడకపోవడం
- ఆనందంగా ఉండే పరిస్థితుల్లోనూ బాధగా ఉండటం.

డిప్రెషన్‌లో ఉన్నవారి కళ్లు నిస్తేజంగా, మెరుపు కోల్పోయి కనపడతాయి. ముఖంలో నవ్వు ఉండదు. బ్లాంక్ ఫేస్‌తో ఉంటారు. భావోద్వేగాలను ముఖంలో పలికించలేరు. మాట్లాడటానికే ఇష్టపడరు. కాళ్లూ చేతుల కదలికలను కూడా ఇష్టపడరు. రోజువారీ పనులనూ నిర్లక్ష్యం చేస్తారు.

కాలు విరిగినా, చెయ్యి విరిగినా బాగయ్యేంతవరకు ఎలా విశ్రాంతి తీసుకుంటామో.. అలాగే మనసు కూడా సేదతీరేంత వరకు అవకాశాన్ని ఇవ్వాలి. సహనంతో కుటుంబ సభ్యులు ఇందుకు పూనుకోవాలి.

**మాటలే మందు..!**

పలకరించాలి. మాట్లాడుకోవాలి. గతంలో సాధించిన గెలుపు ఓటములను ప్రస్తావించాలి. పరిస్థితులు మారుతాయి

అని చెప్పాలి. ఎక్కడన్నా బాధాకరమైన కథనాలు ఉంటే వాటి నుంచి వారు ఎలా బయటపడ్డారో కూడా చెప్పాలి. సానుభూతి వాతావరణం మంచిది కాదు. ప్రాంతాన్ని మార్చాలి. నలుగురిలో సులువుగా కలిసిపోయేలా ఉంచాలి. ఓడిపోవడం తప్పు కాదు.. విజయానికి అది ఓ మెట్టు మాత్రమే. కానీ మారుతున్న కాలానికి తగ్గట్లుగా పరుగులు తీయలేక కొందరు, ఆర్థిక, వ్యక్తిగత, మానసిక.. ఇలా ఎన్నెన్నో కారణాలతో తనువు చాలిస్తున్నారు. అయితే బతికి సాధించుకోవాలని, ఆత్మహత్యతో ఏ ప్రయోజనం లేకపోగా మీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి జీవితాలను అంధకారంలోకి నెడుతుంది.

**అతి పెద్ద మారణాయుధం ఫోన్**

ఫోన్ కుటుంబాల్లోకి వచ్చి తిష్టవేసాకా ఒకరి బాగోగులు ఒకరు పట్టించుకోవడం అనేదే పోయింది. ఎక్కడో ఉన్నవారిని 'అయ్యో' అని మెసేజుల్లో పరామర్శిస్తారు. కానీ, ఇంటి వ్యక్తిని మాత్రం విస్మరిస్తారు. పిల్లల దగ్గర నుంచి ఫోన్లు లాక్కుంటే తమ పెన్నిధిని కోల్పోయినట్టుగా భావిస్తున్నారు. పెద్దవాళ్లు ఫోన్ మాత్రమే తమ సర్వస్వం అన్నట్టుగా ఉంటున్నారు. వీటితోపాటు యువత ప్రేమ విఫలమైన కారణం, చదువులో వెనకబడటం వంటి వాటితో కూడా ఆత్మహత్యలు చేసుకోవాలనుకుంటున్నారు. కుటుంబమంతా కలిసి రోజు పది నిమిషాలు మాట్లాడుకుంటే చాలు ఆ ఇంట ఆనందమే. ఆత్మహత్య అనే పదమే దరిచేరదు. **ఉన్నది ఒక్కటే జిందగీ అని ఆ జీవితాన్ని సంతోషంగా ఆస్వాదించాలని, కష్టాలు ఎదుర్కొని మనచుట్టూ ఉండే వారిని సంతోషపెట్టాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ సంఘం పిలుపునిస్తున్నాయి.**

ఆత్మహత్యల నివారణపై అవగాహణ కల్పించేందుకు అంతర్జాతీయ ఆత్మహత్యల నివారణ సంఘం (ఐఏఎస్‌పీ) ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ), ప్రపంచ మానసిక ఆరోగ్య సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఎంహెచ్)ల సహకారంతో ప్రతి ఏటా సెప్టెంబర్ 10వ తేదీని 2003 నుంచి 'ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం'గా నిర్వహిస్తున్నారు.ఆత్మహత్య అనే అంశంపై అవగాహన పెంచడానికి మరియు సూసైడ్ వంటి సంఘటనలను నివారించడానికి, అందుకు గల మార్గాల గురించి మాట్లాడటానికి ఈరోజు ఆచరిస్తారు. అయితే చావు ఒక్కటే అన్ని సమస్యలకు పరిష్కారం కాదని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ఉదాహరణకు మీరు ఏదైనా ఎత్తైన ప్రదేశానికి లేదా ఏదైనా కొండను ఎక్కి చూడండి. పెద్ద పెద్ద భవనాలు, చెట్లు ఇతర వస్తువులన్నీ చిన్న చీమల్లాగా కనిపిస్తాయి. మీ సమస్యలు కూడా అంతే.. చాలా చిన్నవి.. అలాంటి వాటిని చూసి అస్సలు భయపడకండి. ఏదైనా బతికి సాధించండి, అవకాశాన్ని వదులుకోవద్దు. మీ అందరికీ గొంగళి పురుగు గురించి తెలుసు కదా, అది గొంగళి పురుగుగానే జీవితం ముగుస్తుందని అందరం అనుకుంటే.. చివరాఖరిలో ఒక్క క్షణం అద్భుతం జరుగుతుంది. అంతే అది అప్పటినుండి అందమైన సీతాకోక చిలుకలాగా మారిపోతుంది. అలా మీ జీవితంలో కూడా ఎప్పుడో ఒకప్పుడు లేదా చివర్లో అయినా ఒక అద్భుత క్షణం రావచ్చు. అలాంటి అవకాశాన్ని వదులుకోకండి. మురికి బొగ్గు ఒత్తిడితోనే వజ్రాలు.. ప్రతి ఒక్కరూ వజ్రంలాగా మెరవాలని కోరుకుంటారు. అయితే అందుకు కొన్ని కఠినమైన పరిస్థితులు ఎదురైతే మాత్రం భయపడిపోతారు. కానీ మీరు ఒక్క విషయం గుర్తుంచుకోవాలి. ఎప్పటికీ ప్రకాశవంతంగా ఉండే వజ్రం కూడా మురికి బొగ్గు ఒత్తిడితో తయారవుతుంది. అలాగే మీ జీవితంలోని కొన్ని క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పుడే మీరు కూడా మెరుగ్గా ఉంటారు.

ఒక్కసారే మరణం.. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి ఒక్కసారి మాత్రమే మరణిస్తాడు. అయితే వారిని నమ్ముకున్న తల్లిదండ్రులు, భాగస్వాములు, తోబుట్టువులు మాత్రం బతికుండి ప్రతిరోజూ మరణిస్తూనే ఉంటారు. ఆ భయంకరమైన విషయాలను మరచిపోవడానికి చాలా కష్టపడుతుంటారు. కాబట్టి మీరు సూసైడ్ వంటి నిర్ణయాలను తీసుకునేటప్పుడు ఒక్కసారి వారి గురించి ఆలోచించండి. సమస్య అంతం కాదు.. ఆత్మహత్య మీ సమస్యకు ఎప్పటికీ పరిష్కారం కాదు. ఒకవేళ మీరు చనిపోయినా.. ఆ సమస్య మీ సన్నిహితులకు, బంధువులకు, తల్లిదండ్రులకు చేరుతుంది. ముచ్చట్లతో ముగింపు.. సూసైడ్ వంటి ఆలోచనలు వస్తే, అలాంటి వారు ఎంత వీలైతే.. అంత తొందరగా.. మీ ఫ్యామిలీతో లేదా స్నేహితులతో మాట్లాడుతూ ఉండాలి. అలాగే వారు కూడా వారికి ధైర్యం చెబుతూ ఉండాలి.

2021లో 13,000 మంది విద్యార్థులు భారతదేశంలో ప్రతిరోజూ 35 కంటే ఎక్కువ మంది చనిపోయారు , 2020లో 12,526 మరణాల నుండి 4.5% పెరుగుదల, 10,732 ఆత్మహత్యలలో 864 మంది "పరీక్షలో వైఫల్యం" కారణంగా సంభవించాయి . NCRB యొక్క ADSI నివేదిక 2021 ప్రకారం.

1995 నుండి, దేశం 2021లో అత్యధిక సంఖ్యలో విద్యార్థులను ఆత్మహత్యలకు కోల్పోయింది , అయితే వారిలో దాదాపు 2 లక్షల మంది గత 25 ఏళ్లలో ఆత్మహత్యల ద్వారా మరణించారు. 2017 నుండి 9,905 మంది విద్యార్థులు ఆత్మహత్యలతో మరణించినప్పటి నుండి విద్యార్థుల ఆత్మహత్యల మరణాలు **32.15% పెరిగాయి .**

**2021లో మహారాష్ట్రలో అత్యధికంగా** 1,834 విద్యార్థుల ఆత్మహత్యలు జరిగాయి, ఆ తర్వాత మధ్యప్రదేశ్ మరియు తమిళనాడు ఉన్నాయి.

**మహిళా విద్యార్థుల ఆత్మహత్యల శాతం ఐదేళ్ల కనిష్ట స్థాయి 43.49% కాగా** , మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల్లో **పురుషుల విద్యార్థుల**

**ఆత్మహత్యలు 56.51%గా ఉన్నాయని** నివేదిక వెల్లడించింది . 2017లో 4,711 మంది మహిళా విద్యార్థినులు ఆత్మహత్యలు చేసుకోగా, **2021లో ఆ మరణాల సంఖ్య 5,693కి పెరిగింది.**

విద్యా మంత్రిత్వ శాఖ ప్రకారం **, 2014-21లో ఐఐటిలు, ఎన్ఐటిలు** , కేంద్రీయ విశ్వవిద్యాలయాలు మరియు ఇతర కేంద్ర సంస్థల నుండి 122 మంది విద్యార్థులు **ఆత్మహత్యలు చేసుకున్నారు.** 122 మందిలో 68 మంది షెడ్యూల్డ్ కులాలు (SC), షెడ్యూల్డ్ తెగలు (ST) లేదా ఇతర వెనుకబడిన తరగతులకు (OBC) చెందినవారు.

ఇంజనీరింగ్ మరియు మెడికల్ ప్రవేశ పరీక్షల తయారీకి కేంద్రంగా ఉన్న భారతదేశంలోని కోటాలో ఆత్మహత్యలు పెరుగుతున్న ఆందోళన కలిగిస్తున్నాయి జనవరి 2023 నాటికి, 2022 నుండి కోటాలో **22 మంది విద్యార్థులు మరణించారు మరియు 2011 నుండి దాదాపు 121 మంది మరణించారు.**

ఆత్మహత్య ప్రమాదాన్ని పెంచే కారకాలు ఏమిటి?

**విద్యాపరమైన ఒత్తిడి:**

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజం నుండి అధిక అంచనాలు అధిక ఒత్తిడికి మరియు పరీక్షలలో బాగా రాణించాలనే ఒత్తిడికి దారితీస్తాయి. విజయం సాధించాలనే ఈ ఒత్తిడి కొంతమంది విద్యార్థులకు విపరీతంగా ఉంటుంది, ఇది వైఫల్యం మరియు నిస్సహాయ భావాలకు దారితీస్తుంది.

**మానసిక ఆరోగ్య సమస్యలు:**

డిప్రెషన్, యాంగ్జయిటీ, బైపోలార్ డిజార్డర్ వంటి మానసిక ఆరోగ్య సమస్యలు విద్యార్థుల ఆత్మహత్యలకు దోహదం చేస్తాయి. ఒత్తిడి, ఒంటరితనం మరియు మద్దతు లేకపోవడం వల్ల ఈ పరిస్థితులు మరింత తీవ్రమవుతాయి.

**ఒంటరితనం మరియు ఒంటరితనం:**

ఎడ్యుకేషనల్ హబ్‌లలో ఉన్న చాలా మంది విద్యార్థులు చాలా దూరం నుండి వచ్చి వారి కుటుంబాలు మరియు స్నేహితులకు దూరంగా నివసిస్తున్నారు. ఇది ఒంటరితనం మరియు ఒంటరితనం యొక్క భావాలకు దారి తీస్తుంది, ఇది తెలియని మరియు పోటీ వాతావరణంలో ఎదుర్కోవడం చాలా కష్టం.

**ఆర్థిక ఆందోళనలు:**

ట్యూషన్ ఫీజులు లేదా జీవన వ్యయాలను భరించలేకపోవడం వంటి ఆర్థిక ఇబ్బందులు విద్యార్థులకు తీవ్ర ఒత్తిడిని మరియు ఆందోళనను కలిగిస్తాయి.

ఇది నిస్సహాయత మరియు నిరాశ భావాలకు దారి తీస్తుంది.

**సైబర్ బెదిరింపు:**

సైబర్ బెదిరింపు మరియు ఆన్‌లైన్ వేధింపులు సర్వసాధారణంగా మారుతున్నాయి మరియు విద్యార్థుల ఆత్మహత్యలకు దోహదం చేస్తాయి. సైబర్ బెదిరింపు వేధింపులు, సైబర్‌స్టాకింగ్ లేదా సోషల్ మీడియా ద్వారా బెదిరింపు వంటి అనేక రూపాలను తీసుకోవచ్చు.

**పదార్థ దుర్వినియోగం:**

మత్తుపదార్థాల దుర్వినియోగం మరియు మద్యం దుర్వినియోగం విద్యార్థుల ఆత్మహత్యలకు దోహదపడతాయి. పదార్థ దుర్వినియోగం మానసిక ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు మరియు చట్టపరమైన సమస్యలకు దారి తీస్తుంది, ఇవన్నీ విద్యార్థులకు విపరీతంగా ఉంటాయి.

**సంబంధ సమస్యలు:**

బంధుత్వ సమస్యలు, విడిపోవడం, కుటుంబ కలహాలు మరియు స్నేహ సమస్యలు కూడా విద్యార్థుల ఆత్మహత్యలకు దోహదం చేస్తాయి. ఇంటి నుండి దూరంగా ఉన్న మరియు పరిమిత మద్దతు ఉన్న విద్యార్థులకు ఈ సమస్యలను ఎదుర్కోవడం చాలా కష్టం.

**మద్దతు లేకపోవడం:**

ఎడ్యుకేషనల్ హబ్‌లలోని చాలా మంది విద్యార్థులు కష్టపడుతున్నప్పుడు సహాయం కోసం చేరుకోవడానికి ఇష్టపడరు. ఇది మానసిక ఆరోగ్య సమస్యల చుట్టూ ఉన్న కళంకం లేదా తీర్పు తీర్చబడుతుందనే భయం వల్ల కావచ్చు. ఈ మద్దతు లేకపోవడం నిస్సహాయత మరియు నిరాశ భావాలకు దారి తీస్తుంది.

ఆత్మహత్యలను నివారించడానికి ఏమి చేయాలి?

**మెరుగైన మానసిక ఆరోగ్య సేవలు:**

మానసిక ఆరోగ్య సేవలు మరియు కౌన్సెలింగ్ సేవలు, సహాయక బృందాలు మరియు మనోవిక్షేప సేవలు వంటి వనరులను విద్యార్థులకు అందించడం ఆత్మహత్యలను నిరోధించడంలో సహాయపడుతుంది.

అలాగే, పాఠశాలలు మరియు విశ్వవిద్యాలయాలు **తప్పనిసరిగా ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులకు మానసిక ఆరోగ్య ప్రథమ చికిత్సలో శిక్షణ ఇవ్వాలి.**

**మానసిక ఆరోగ్యం పట్ల సానుకూల దృక్పథాన్ని స్వీకరించడం:**

**మానసిక ఆరోగ్యం మరియు ఆత్మహత్యల గురించి బహిరంగ చర్చల** ద్వారా మానసిక ఆరోగ్యం మరియు సహాయం కోరడం పట్ల సానుకూల దృక్పథాలను కూడా ప్రోత్సహించాలి .

**మొత్తం వ్యక్తిత్వ వికాసంపై దృష్టి:**

**వ్యక్తిత్వ వికాసానికి సమగ్ర విధానాన్ని తీసుకోవడం ద్వారా, విద్యాసంస్థలు విద్యార్థులు విద్యాపరంగా మరియు మానసికంగా అభివృద్ధి చెందడానికి సహాయపడే సహాయక మరియు సమగ్ర వాతావరణాన్ని** సృష్టించగలవు మరియు ఆత్మహత్యలను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**క్రీడలలో పాల్గొనడాన్ని ప్రోత్సహించడం:**

**ఒత్తిడి మరియు భావోద్వేగాలకు సానుకూల అవుట్‌లెట్ అందించడం** ద్వారా విద్యా కేంద్రాలలో ఆత్మహత్యలను నివారించడంలో క్రీడలు పాత్ర పోషిస్తాయి , అలాగే ఆత్మగౌరవం మరియు విశ్వాసాన్ని పెంచుతాయి.

**సామాజిక-ఆర్థిక సమస్యలను పరిష్కరించడం:**

విద్యార్థుల మొత్తం శ్రేయస్సును మెరుగుపరచడానికి మరియు ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశను తగ్గించడానికి పేదరికం, నిరాశ్రయం

మరియు నిరుద్యోగం వంటి సామాజిక-ఆర్థిక కారకాలను **పరిష్కరించాలి .**

**కఠినమైన సైబర్ బెదిరింపు విధానాలు:**
కఠినమైన సైబర్ బెదిరింపు విధానాలను అమలు చేయడం మరియు ఆన్‌లైన్ వేధింపులపై కఠిన చర్యలు తీసుకోవడం విద్యార్థుల ఆత్మహత్యల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇందులో **సోషల్ మీడియా సైట్‌లను పర్యవేక్షించడం, సైబర్ బెదిరింపులకు సంబంధించిన విద్యను అందించడం మరియు** సైబర్ బెదిరింపులకు వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటివి ఉండవచ్చు.

**పదార్థ దుర్వినియోగ నివారణ కార్యక్రమాలు:**
మాదక ద్రవ్యాల దుర్వినియోగ నిరోధక కార్యక్రమాలను అమలు చేయడం వల్ల విద్యార్థుల ఆత్మహత్యల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. **మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం, వ్యసనంతో పోరాడుతున్న వారికి సహాయాన్ని అందించడం** మరియు డ్రగ్స్ మరియు ఆల్కహాల్ యాక్సెస్‌ను తగ్గించడానికి చర్యలు తీసుకోవడం వంటివి ఇందులో ఉండవచ్చు .

**సానుకూల సంబంధాలను నిర్మించడం:**
సానుకూల సంబంధాలు మరియు కనెక్షన్‌లను నిర్మించుకోవడానికి విద్యార్థులను ప్రోత్సహించడం **, రిలేషన్షిప్ కౌన్సెలింగ్ సేవలను అందించడం** మరియు సహాయం కోసం విద్యార్థులను ప్రోత్సహించడం ఆత్మహత్య ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయ పడుతుంది.

**కుటుంబ మద్దతు:**
విద్యార్థులకు వారి కుటుంబాల నుండి మద్దతు అందించడం ఆత్మహత్య ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. **ఇది కుటుంబాలకు మద్దతు మరియు వనరులను అందించడం మరియు** వారి కుటుంబాలతో సంబంధాన్ని కొనసాగించ డానికి విద్యార్థులను ప్రోత్సహించడం వంటివి కలిగి ఉండవచ్చు. ఆత్మ హత్యలను తగ్గించడానికి సంబంధిత కార్యక్రమాలు ఏమిటి?

**గ్లోబల్ ఇనిషియేటివ్స్:**
**ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవం (WSPD): ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10** వ తేదీనWSPDని **WHOతో కలిసి ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ సూసైడ్ ప్రివెన్షన్ (IASP) 2003** లో స్థాపించింది . ఇది సమస్యపై దృష్టిని కేంద్రీకరిస్తుంది, కళంకాన్ని తగ్గిస్తుంది మరియు సంస్థలు, ప్రభుత్వం మరియు ప్రజలలో అవగాహన పెంచుతుంది, ఆత్మహత్యలను నివారించవచ్చని ఏకవచన సందేశాన్ని ఇస్తుంది.
**"చర్య ద్వారా ఆశను సృష్టించడం" అనేది 2021 - 2023 వరకు** WSPD కోసం **త్రైవార్షిక థీమ్.** ఈ థీమ్ ఆత్మ హత్యకు ప్రత్యామ్నాయం ఉందని మరియు మనందరిలో ఆత్మవిశ్వాసం మరియు వెలుగును నింపడం లక్ష్యంగా ఉంది.
**ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం:** ప్రతి సంవత్సరం **అక్టోబర్ 10** న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవంగా జరుపుకుంటారు . ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం యొక్క మొత్తం లక్ష్యం ప్రపంచవ్యాప్తంగా మానసిక ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచడం మరియు మానసిక ఆరోగ్యానికి మద్దతుగా ప్రయత్నాలను సమీకరించడం.
ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం 2022 యొక్క థీమ్ **"మేకింగ్ మెంటల్ హెల్త్ & వెల్ బీయింగ్ ఫర్ ఆల్ ఎ గ్లోబల్ ప్రియారిటీ".**

**భారతీయ కార్యక్రమాలు:**

**మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం:**
MHA 2017 మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు **మానసిక ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం** లక్ష్యంగా పెట్టుకుంది
**కిరణ్** : సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆందోళన, ఒత్తిడి, నిరాశ, ఆత్మహత్య ఆలోచనలు మరియు ఇతర మానసిక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్న వ్యక్తులకు మద్దతునిచ్చేందుకు **24/7 టోల్-ఫ్రీ హెల్ప్‌లైన్ "కిరాన్"ను ప్రారంభించింది .**
**మనోదర్పణ్ చొరవ:** మనోదర్పన్ అనేది **ఆత్మనిర్భర్ భారత్ అభియాన్ కింద విద్యా మంత్రిత్వ శాఖ యొక్క చొరవ.** కోవిడ్-19 సమయంలో విద్యార్థులు, కుటుంబ సభ్యులు మరియు ఉపాధ్యాయులకు వారి మానసిక ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం మానసిక సామాజిక సహాయాన్ని అందించడం దీని లక్ష్యం .
**జాతీయ ఆత్మహత్య నివారణ వ్యూహం:** 2023లో ప్రకటించబడినది, **2030 నాటికి ఆత్మహత్యల మరణాలను 10% తగ్గించేందుకు** సమయానుకూల కార్యాచరణ ప్రణాళికలు మరియుబహుళ రంగాల సహకారం తో **దేశంలోనే** జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహం మొదటిది. **ఆత్మహత్యల నివారణ కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌత్ ఈస్ట్-ఆసియా ప్రాంత వ్యూహానికి అనుగుణంగా** ఈ వ్యూహం ఉంది. వ్యూహం విస్తృతం గా **రాబోయే మూడు సంవత్సరాలలో ఆత్మహత్య కోసం సమర్థవంతమైన నిఘా యంత్రాంగాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తుంది.** రాబోయే ఐదేళ్లలో అన్ని జిల్లాల్లో జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్యల నివారణ సేవలను అందించే మానసిక ఔట్ పేషెంట్ విభాగాలను ఏర్పాటు చేయాలని ఇది కోరుతోంది. రాబోయే ఎనిమిదేళ్లలో **అన్ని విద్యా సంస్థల్లో మానసిక క్షేమ పాఠ్యాంశాలను ఏకీకృతం చేయడం** కూడా దీని లక్ష్యం .

| సంవత్సరాల వారీగా ఆత్మహత్యల సంఖ్య | |
|---|---|
| 2017 | 1,29,887 |
| 2018 | 1,34,516 |
| 2019 | 1,39,123 |
| 2020 | 1,53,052 |
| 2021 | 1,64,033 |

**ఆత్మహత్యల గురించి బాధ్యతా యుతమైన మీడియా రిపోర్టింగ్ కోసం మార్గదర్శకాలను అభివృద్ధి చేయడం మరియు ఆత్మహత్యకు సంబంధించిన మార్గాలను పరిమితం చేయడం వంటివి** ఇది ఊహించింది.

## ముగిసిన మూడవ సెమిస్టర్ పబ్లిక్ పరీక్షలు, నాల్గవ సెమిస్టరు టీచింగ్ ప్రాక్టికల్స్.

2021-23 బ్యాచ్ నకు చెందిన చాత్రోపాధ్యాయుల మూడో సెమిస్టర్ పబ్లిక్ థియరీ పరీక్షలు ఆగస్టు 10 నుండి 17 వరకు భీమునిపట్నం నందలి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిశాయి. భీమిలి డైట్ నుంచి 79 మంది చాత్రోపాధ్యాయులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రస్తుతం వీరు నాలుగో సెమిస్టర్ లో ఉన్నారు. ఆగస్టు 23 వ తేదీతో నాలుగో సెమిస్టర్ బోధనా దినాలు ముగిశాయి. వీరు అదే రోజున సంస్థ నుండి రిలీవయ్యారు. వారికి నాలుగవ సెమిస్టర్ టీచింగ్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఆగష్టు 28 నుండి 31 వరకు భీమునిపట్నం నందలి వివిధ స్కూల్స్ లో జరిగాయి. నియమించబడిన పాఠ్యాంశాలకు తగిన లెసన్ ప్లాన్స్, బోధనోపకరణములను సిద్ధం చేసుకొని ప్రాక్టికల్స్ నిర్వహించారు. నాలుగవ సెమిస్టర్ థియరీ పబ్లిక్ పరీక్షలు సెప్టెంబర్ 19 నుండి 22 వరకు నిర్వహించబడునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిక్షల డైరెక్టర్ శ్రీ డి. దేవానంద రెడ్డి గారు ప్రకటించారు. రెండవ సెమిస్టర్ థియరీ పబ్లిక్ పరీక్షలు సెప్టెంబర్ 19 నుండి 22 వరకు నిర్వహించబడునని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిక్షల డైరెక్టర్ శ్రీ డి. దేవానంద రెడ్డి గారు ప్రకటించారు.

## బాల గేయాలు.... బాల గేయాలు.... కవితలు .... బాల గేయాలు.... బాల గేయాలు....

### బడి పిల్లలు

మేము బడి పిల్లలం,
కొందరు పిడుగులు అంటారు
మరికొందరు బుడుగులు అంటారు
ఎక్కువ మంది పిల్లలూ అని మాత్రమే పిలుస్తారు.
మేమే బడి పిల్లలం.
విజయాలకు పొంగిపోము అపజయాలకు కృంగిపోము.
మా తల్లిదండ్రుల కాంక్షలు నెరవేర్చుటే ధ్యేయంగా నిలబడే వాళ్ళం.
మేమే బడి పిల్లలం!!

మా మస్తిష్కంలో చేరే కుళ్ళుని పారద్రోలి
స్వచ్ఛమైన సెలయేరులా ప్రవహించే పిల్ల కాలువలం.
మేము బడి పిల్లలం!!
మా ఆలోచనలు ఎప్పుడూ గాలిపటాలలా ఎత్తులో ఎగురుతాయి,
మా గురువులు దారాలుగా తోడుంటే!!

మా గురువుల శిక్షణలో శ్వేత సౌదాలమౌతామ్,
రవివర్మ చిత్రాలమౌతామ్, బంగారు హారాలమౌతామ్.
విద్య అనే పొలంలో పండే బంగారు పంటలం,
అనంత సముద్రాంతరాలలో, గాఢాంధకార గనులలో
నిక్షిప్తమైన ముత్యాలం, విలువైన ఖనిజాలం.
మేమే బడి పిల్లలం!!
దేశ భవిష్యత్తుకు ఆశలం,
రేపటి రోజున దివ్వెలం,
ప్రగతి పథంలో జువ్వలం,
అసమానం మా మనో బలం.
మేమే బడి పిల్లలం!!

*.....చల్లంగి ప్రవీణ్ కుమార్,*
*ఎస్.ఏ.తెలుగు, జి.హెచ్.ఎస్. ఎలమంచిలి, అనకాపల్లి జిల్లా.*

### తెలుగు శోభ

వేకువ జామున తుషార బిందువుల అక్షర రూపం నా తెలుగు
తుషార మంచు బిందువులచే వికసించే పుష్పాల సోయగం నా తెలుగు
ఉషోదయ వేళ రవి కాంతుల పసిడి వెలుగు నా తెలుగు
హిమానీనదాల జీవనదుల సవ్వడి నా తెలుగు
తెల్లని చంద్రుని పండు వెన్నెల నా తెలుగు
భరతమాత చీర అంచుల మెరుపు నా తెలుగు
ఆదికవుల కవిత్వములు మకరందం నా తెలుగు
తెలుగింట అరిటాకులు ఆవకాయ భోజనం రుచి నా తెలుగు
అమ్మ అని పిలుపులో నీ మాధుర్యం నా తెలుగు
బాపు చిత్రకళలోని సౌందర్యం నా తెలుగు
పుట్ట తేనెలోని తేనె తీయదనం నా తెలుగు
పసిపిల్లల కేరింతలు నా తెలుగు
నాట్య మయూరి నెమలి ఆట నా తెలుగు
అందుకే దేశభాషలందు తెలుగు లెస్స

---. కవి రత్న డాక్టర్ జె. అమృత రావు,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఏ కోడూరు

# మిన్న చిన్న సూరి పద్యాలు

శ్రీ బూర సూర్యనారాయణ, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు.

**1051ఆ.**
చెట్టు మీదనున్న చిలుకనొకటి తెచ్చి
మాట నేర్పి నట్టి మానవుండు
చేతకాక యట్టి చిలుక చెంతకు చేరి
చిలుక జోస్య మడుగు చిన్న సూరి

**1052ఆ.**
మనసు పొంగిపోవు మనసార కొనియాడ
ప్రతిభను చెడగొట్టు నతి ప్రశంస
వసుధ పొంగిపోవు వర్షపు జల్లుకు
చేటు వరదలైన చిన్న సూరి

**1053ఆ.**
పూజ కన్న కలవు పుణ్య కార్యములెన్నొ
మాట కన్న కలవు మంచి పనులు
సత్య బోధ కన్న సలహాలు కన్నను
సేవలెన్నొ కలవు చిన్న సూరి

**1054ఆ.**
కోటికాసులేల? కూటికి గుడ్డకు
కొంత ధనము చాలు సంతసించ
మూర వస్త్రమేల? మూతికి మోముకు
చేతి గుడ్డ చాలు చిన్న సూరి

**1055ఆ.**
బిక్ష పేద కొరకు కక్ష గర్వి కొరకు
రక్ష మంచి కొరకు రాజ్యమందు
లక్ష సిరులు కొరకు కుక్షి తిండి కొరకు
శిక్ష చెడ్డ కొరకు చిన్న సూరి

**1056ఆ.**
సంఘమందు నొక్క సలహాను కోరిన
వందమంది కదలి వచ్చి చెప్పు
వందమంది నడుగ వసుధలో సాయమ్ము
చేయరొక్కరైన చిన్న సూరి

**1057ఆ.**
ధనికులెల్ల భువిని ధర్మదాతలు కారు
పేదకైన నుండు పెద్ద మనసు
మనసు లేక యున్న మణులున్న ఫలమేమి?
చిల్లిగవ్వ నిడరు చిన్న సూరి

**1058ఆ.**
వారసత్వ సుతుడు వరలక్ష్మి పుత్రుడై
సర్వసుఖము లంది చతికిల బడు
శ్రమకు సన్నిహితుడు చెమటకు మిత్రుడై
చేత నత్వ మొందు చిన్న సూరి

**1059ఆ.**
కాయ కన్న పండు కడుతీపి రుచినిచ్చు
మొక్క కన్న చెట్టు మోదమిచ్చు
శూన్య మతియు కన్న సుజ్ఞాన మనసునే
చివరకు ధరమెచ్చు చిన్న సూరి

**1060ఆ.**
కాళ్లుపెట్టబోకు కడలి లోతు మరచి
చేయి పెట్టకెచట చెడని తెలిసి
తలను దూర్చరాదు తప్పు కార్యములలో
చేటు నెరిగి కూడ చిన్న సూరి

**1061ఆ.**
పెనుగులాట బ్రతుకు పేకాట వంటిది
ముక్క పడిన గెల్చు ముసలి యైన
ముక్క తగలకున్న మొనగాడి కైనను
చేయి క్రింద పడును చిన్న సూరి

**1062ఆ.**
అందలేదు మనుజు డపనమ్మకమ్మున
పనులు చేసి కూడ ఫలితమేది
అతని కున్న చాలు నాత్మవిశ్వాసమ్ము
చేసి పొంద గలడు చిన్న సూరి

**1063ఆ.**
చెడ్డవారలెల్ల చెలరేగి నప్పుడు
చెడును కొంతవరకు పుడమి తల్లి
మంచివారలెల్ల మౌనమ్ము దాల్చిన
చెడును సర్వ జగతి చిన్న సూరి

**1064ఆ.**
మంచివారె భువిని మానవ లందరు
మధుర భావముండు మాటలందు
మంచి కానరాదు మనసు పొరలులోన
చిత్త మెరిగి చూడ చిన్న సూరి

**1065ఆ.**
రాజ్యమందు బుధుడు రక్షింప బడుచుండు
చేసినట్టి మంచి చెంత నుండ
రాత్రి పగలు ఖలుడు రక్షించు కొనుచుండు
చేసి నట్టి చెడును చిన్న సూరి

**1066ఆ.**
వెలుగు వెంట వచ్చు నిలలోన చీకటి
మసలు చుండు చెడ్డ మంచి వెనుకె
విజయ గాథ వెనుక విఫల యత్నములెన్నొ
చింత సుఖము బ్రతుకు చిన్న సూరి

**1067ఆ.**
కోటి విద్యలన్ని కూడు గుడ్డ కొరకె
నాణ్యమైన మాట నాటి మాట
కోటి విద్యలిపుడు కోట్ల యాస్తి కొరకె
చెడెను నాటి మాట చిన్న సూరి

**1068ఆ.**
విద్య బాల్యమందె వెలిగించు మదిలోన
పట్టు యౌవనమున ప్రగతి దారి
బుద్ధి శాంతి పరుచు వృద్ధాప్యమందున
చెడవు మూడు దశలు చిన్న సూరి

**1069ఆ.**
పంచ సంతసమ్ము పరమ పుణ్యమదియు
ప్రజను బాధ పెట్ట పాపమదియు
పాపపుణ్యమెంచ పరిశీల నెందుకు?
కన్ను లెదుట నుండ చిన్న సూరి

**1070ఆ.**
పాము కాగ్రహమ్ము పట్ట వలదనిన
కంట బడక మనిన కప్ప వినదు
తగవులాట నందు తగ్గకున్న నొకరు
చిచ్చు నార్ప లేము చిన్న సూరి

**1071ఆ.**
ధనము చెడిన నాడు దగ్గరౌ కలతలు
పెద్ద తప్పు కాదు పేదతనము
గుణము చెడిన నాడు గ్రుడ్డివై తలపులు
చేరు నేరవృత్తి చిన్న సూరి

**1072ఆ.**
సాధనమున గెల్చి సాంకేత ప్రగతిలో
జ్ఞానవంతుడాయె జగతి నరుడు
చేతకాక యోడి నైతిక విలువలో
చెడెను బుద్ధి యందు చిన్న సూరి

**1073ఆ.**
శాంతి యాయుధమ్మె సత్యమనుచు నాడు
విశ్వ కీర్తి పొందు విజయ సుతుడు
మారణాయుధమ్మె మంచి యనుచు నేడు
చెరిపె భరత కీర్తి చిన్న సూరి

**1074ఆ.**
మందలింపు నందు మమకారమున్నను
మంచి యుండు నందు నెంచి చూడ
ప్రణుతి చేయుటందు పరిహాసమున్నను
చెడ్డ యుండునందు చిన్న సూరి

## జాతినిర్మాణ కల్పతరువులు గురువులు

అజ్ఞానం మరిపించేవారు
జ్ఞానధార కురిపించేవారు
పిల్లల మనసులు దోచేవారు
బడిలో వారిని కాచేవారు
తల్లుల లాలన పంచేవారు
తండ్రిలాగ రక్షించేవారు
శిష్యుల ప్రతిభను మెచ్చేవారు

సన్మార్గమునకు తెచ్చేవారు
జీవన గమనం నేర్పేవారు
బాధలోన ఓదార్పే వారు
బాలల భవితకు పునాది వారు
ఉజ్వల జీవన ఉగాది వారు
బ్రహ్మరాతలను మార్చేవారు
సుగుణసిరులు సమకూర్చేవారు

జాతినిర్మాణ కల్పతరువులు
వీళ్ళెవరోకాదండి గురువులు

రచన:
...పట్నాల భాస్కర్ రావు
SA (BS), ZPHS. A. S. PETA,
KASIMKOTA Md.,
ANAKAPALLI DIST., Ph.: 9849116154

## WHERE IS MY HOME

Dear ...
How is your Home?
Enquired my Mom
My Home,

Isn't this my Home
Lost in thoughts
Recollected the Past
"You made the Home
You are the Home"
Most fascinating
And still resonating...

Feeling Glum..
Reached Home
"How are things in your Home"
Asked him Mom
My Home,

Isn't this my Home
Lost in thoughts
Recollected the Past
"You made the Home
You are the Home"
Reverberated as an uphill battle

Rising my frustration forevermore
My Home,

Years passed
Graying started
Journeyed halfway
Still searching a way
To reach the home way
The re is no home without me
Still I look for My own Home.

## కోడి కూత తెలియదు మాకు!

కోడి కూత తెలియదు మాకు!.............
కోడికూత తెలియదు మాకు గడియారం గంటలు తప్ప.
లేత పొద్దులు తెలియదు మాకు కరెంటు దీపాల వెలుగులు తప్పా.
పచ్చని ప్రకృతి తెలియదు మాకు పుస్తకాలలో రంగుల బొమ్మలు తప్పా.
చిరుగాలి స్పర్శ తెలియదు మాకు ఫ్యాన్ గాలి పెనుగులు తప్పా.
సెలయేరు సవ్వడి తెలియదు మాకు కస్సుబుస్సుల తిట్లు తప్పా
వానజల్లులో అల్లరి తెలియదు మాకు బాత్రూం స్నానాలు తప్పా.
వెండివెన్నలలో ఆటలు తెలియదు మాకు బందిఖానలో చదువులు తప్పా.

అలారం పలుకగానే అవులించుకుంటూ నిద్రలేస్తాం
గణగణ గంటల తరబడి చదువుతాం
గబగబా హోంవర్క్ చేస్తాం గజిబిజి బయలుదేరుతాం
గంపెడు బరువు భుజన వేసుకొని టకటక బడికి చేరుతాం
బుడిబుడి నడకల అలక తీరకుండానే వరుసలలో నిలబడి ప్రార్ధన గీతాలు పడుతాం
మొదట గంటకు ప్రారంభమైన పాఠలగోడవ చివరి గంట వరకు వింటాం
బడి పాఠాలు అవ్వగానే బయట బడికి చేరుతాం.

......చలపతిరావు. కె,
SGT
ప్రాథమిక పాఠశాల, చింతపల్లి మండలం, ASR జిల్లా.
Phone no: 7382693616

# డైట్ లో ప్రపంచ ఆదివాసి దినోత్సవం



ప్రకృతితో పెనవేసుకున్న పర్యావరణహిత సంప్రదాయాలు ఆదివాసీ జీవనశైలిలో అంతర్భాగాలని భీమునిపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ అన్నారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు 9 న డైట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.



ఆదివాసీలు తమ ప్రత్యేక సంస్కృతి తో పాటు అటవీ భూములు సహజ వనరులు పర్యావరణాన్ని కాపాడడంలో కీలక భూమిక పోషిస్తున్నారని అన్నారు. పర్యావరణం గురించి మనం అనేక సదస్సులు దినోత్సవాలు చేస్తూ ప్రజలలో అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తామని, కానీ ఆదివాసీలు తమ జీవితమే పర్యావరణానికి అంకితం చేస్తూ జీవిస్తారని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్, పర్యావరణవేత్త గొట్టేటి రవి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తొంభై దేశాల్లో 37 కోట్ల ఆదివాసీ వాసుల జనాభా ఉంది. అయిదు వేలకుపైగా భిన్న సంస్కృతులు, ఏడు వేలకు పైగా భాషలు ఆదివాసీ ప్రాంతాల్లో ఉన్నాయని, ఐక్యరాజ్య సమితి, క్షేత్రస్థాయిలో వివిధ ప్రభుత్వ వ్యవస్థలో అది వాసుల హక్కులకు రక్షణ కవచాలు ఏర్పాటు చేశాయి. కానీ, ఆ కవచాలకు ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ తూట్లు పడుతూనే ఉండటం విచారకరం. సాగు చేసు కొంటున్న భూములు కోల్పోవడం, అభివృద్ధి పేరిట వనరులను హరించివే యడం, అభివృద్ధి ప్రాజెక్టులు, ఖనిజ తవ్వకాల్లో నిర్వాసితులుగా మారడంవల్ల ఆదివాసులు ఉపాధి, విద్య, ఆర్థిక అవసరాల కోసం నగర ప్రాంతాలకు వలస పోతున్నారని, నగర జీవనంలో వీరికి కనీస పౌర సేవలూ అందడం గగనమవుతుందని, అంతులేని వివక్షణ వీరిని వెంటాడుతోందని, ఈ ఏడాది ఆదివాసీ యువత లక్ష్యంగా అభివృద్ధి విధానాలు అమలు కావాలని, ప్రపంచ సవాళ్ళని ఎదుర్కోవాలని ఐరాస పిలుపునిచ్చిందన్నారు.

ఆదివాసీల జీవనశైలి పర్యావరణంతో పెన వేసుకుని ఉంటుందని ప్రపంచానికి అనేక ఆహార ఔషధ ఉత్పత్తులను అందిస్తున్నారని, కానీ నేటి సమాజం ఆదివాసులను తీవ్ర సమస్యలలో కొట్టిమిట్టాడుతున్నట్టు చేస్తుందని అన్నారు. ఆదివాసుల ప్రత్యేక చట్టాలకు వారి భూమి హక్కులకు రక్షణ కల్పించాలని వారి విద్యా వైద్యం సదుపాయాలు కల్పిస్తూ వారి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు ఈ సందర్భంగా చాత్రోపాధ్యాయులు ఆదివాసి నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.మహాలక్ష్మి, సి.ఏ.సోమయాజులు, జె.మాధవి తదితరులు పాల్గొన్నారు.





# ముగిసిన 2021-23 బ్యాచ్ ఛాత్రోపాధ్యాయుల ఇంటర్నషిప్

2021-23 బ్యాచ్ నకు చెందిన రెండవ సెమిస్టర్ చాత్రోపాధ్యాయులకు ఇంటర్నె షిప్ టీచింగ్ ప్రాక్టీస్ తరగతులు ఆగస్టు 4 నుండి 9 వరకు భీమునిపట్నం ఆనందపురం చినగదిలి మండలాలలోని వివిధ పాఠశాలల్లో జరిగాయి. ఒక్కొక్క విద్యార్థి తెలుగు, గణితములలో ప్రాథమిక తరగతులకు పదేసి చొప్పున పాఠ్యాంశాలకు పాఠ్య ప్రణాళికలు, బోధనోపకరణములు, బోధనా వ్యూహాలు తయారు చేసుకుని ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు బోధించారు. ఈ పాఠ్యాంశాలపై విద్యార్థులకు సీ.సీ.ఈ. పద్ధతిలో అచీవ్మెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ ఇంటర్న్ షిప్ లోనే వారి కోర్సు నందు గల వివిధ సబ్జెక్టులకు తయారు చేయవలసిన ఫీల్డ్ బేస్డ్ ప్రాజెక్టులకు అవసరమైన డేటాను, ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల నుండి, విద్యార్థుల నుండి, సమాజం నుండి సేకరించారు. ఇంటర్నెట్ షిప్ నిర్వహించిన పాఠశాలలో విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగుతూ, వారికి బోధన చేస్తూ, బోధనలో మెలకువలను తెలుసుకున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల నుండి సలహాలు సూచనలు స్వీకరించారు.





# డైట్ లో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





జిల్లా విద్యా శిక్షణ సంస్థ భీమునిపట్నం నుండి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి సంస్థ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ ఆవిష్కరణ చేశారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎందరో వీరుల త్యాగఫలం మనం అనుభవిస్తున్నామని, దానిని పరిరక్షిం చాల్సిన బాధ్యత అందరికీ ఉందని అన్నారు. చాత్రోపాధ్యాయులు దేశభక్తి గీతాలు ఆలపించారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, అధ్యాపకులు సోమయాజులు మహాలక్ష్మి, మాధవి, హరిణి, త్రినాధ రావు, కమాండ్ కంట్రోల్ కేంద్రం సిబ్బంది, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








వార్షిక వర్క్ ప్లాన్ అండ్ బడ్జెట్ పై మూడు రోజుల కార్యశాల విజయవాడ నందలి మురళి రిసార్ట్ నందు ఆగస్టు 3 నుండి 5 వరకు జరిగింది.



ఈ వర్క్ షాప్ లో భీమిలి డైట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. సుధాకర్ గారి తో పాటు అధ్యాపకులు శ్రీ గొట్టేటి రవి, శ్రీ సి.ఏ. సోమయాజులు మొతం ముగురు



పాల్గొన్నారు. భారత ప్రభుత్వ ఆర్థిక ముఖ్య సలహాదారు శ్రీ సబీర్ శుక్ల వర్క్ షాప్ ను నిర్వహిస్తూ ప్రణాళిక, ప్రణాళికలోని సోపానాలు, వనరులు వాటి వినియోగాలు మొదలగు అంశాలపై మొదటి రోజు వివరించారు.



రెండవ రోజు  పోకడలు మరియు మినహాయింపులు అంశంపై పలు కృత్యాలు చేయించి, జిల్లా ప్రణాళిక రూపకల్పనకు చేయవలసిన కృత్యాలు, అభ్యసనాలు, వ్యూహాలు మొదలగు అవసరాలు చర్చించారు. హాజరైన ప్రతి జిల్లా బృందంచే జిల్లాకు సంబంధించిన ఒక సమస్యపై బడ్జెట్పై మాదిరి ప్రణాళిక, స్కూల్ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయించారు. ఎన్.ఎ.ఎస్ (NAS) డేటాను విశ్లేషణ చేయడం, ప్రణాళికలు వినియోగించడం, డాక్యుమెంటేషన్ తయారు చేయడం మొదలు అంశాల గురించి మూడవ,రోజు చర్చ మరియు సాధన జరిగినది.

ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు శ్రీ బి. శ్రీనివాసరావు గారు, ఎస్ సి ఆర్ టి డైరెక్టర్ డాక్టర్ బి. ప్రతాపరెడ్డి గారు



హాజరై, శిక్షకులతో మాట్లాడారు. సాల్ట్ ప్రాజెక్టు ద్వారా అమలవుతున్న పథకాలు, పాఠశాల సూక్ష్మస్థాయిలో అమలు చేయుటకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడంలో నైపుణ్యం సాధించాలని కోరారు.
కార్యక్రమంలో  జాయింటు డైరెక్టర్ ప్లానింగ్ శ్రీ వాసుదేవరావు, సత్వర్ సీనియర్ మేనేజర్ శ్రీ శశికిరణ్ తదితరులు పాల్గొన్నారు.






నేటి తరం చేనేత వస్త్రాలను ధరిస్తూ చేనేత కలను కార్మికులను ప్రోత్సహించవలసిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ అన్నారు. డైట్లో ఆగష్టు 7 న 'జాతీయ చేనేత దినోత్సవాన్ని' ఘనంగా కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రోద్యమ ఉద్యమానికి చేనేతకు అవినాభావ సంబంధం ఉందని 1995 లో ప్రారంభమైన విదేశీ వస్తు బహిష్కరణ కార్యక్రమంలో




భారతీయులందరూ ఇంగ్లాండ్ తదితర ఇతర దేశాలలో తయారైన వస్తువులతో పాటు దుస్తులను అధికంగా వీధుల్లో వేసి తగులబెట్టారని, భారతదేశంలోని ముడి పదార్థాలను ఆంగ్లేయులు విదేశాలకు తీసుకువెళ్లి అక్కడ యంత్రాలతో తయారైన వస్త్రాలను భారతదేశంలో అమ్మి చేనేత కార్మికుల పొట్ట కొట్టారని అన్నారు. గాంధీ మహాత్మ ప్రారంభించిన ఈ ఉద్యమ ఫలితంగా చేనేత పరిశ్రమ భారతదేశంలో అభివృద్ధి చెందిందని, మహాత్మ గాంధీ కూడా స్వయంగా వడికిన చేనేత వస్త్రాల నే తయారు చేసుకునే వారిని అన్నారు. ఛాత్రోపాధ్యాయులు రాహేలు, సాయి జ్యోతిలు మాట్లాడుతూ ప్రత్తి నుండి దారం, దారంతో పడుగు అనే నిలువ వరుస, పేకా అనే అడ్డ వరుసలతో నేత నేస్తారని అందుకే చేనేత అంటారని అన్నారు.

వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రోత్సహిస్తూ మన పండగలు ఉత్సవాలలో సంవత్సరానికి ఒకసారి అయినా చేనేత వస్త్రాన్ని కొనుగోలు చేసి మన సంస్కృతిని ప్రోత్సహించాలని అన్నారు. అధ్యాపకురాలు శ్రీమతి జె. మాధవి మాట్లాడుతూ చేనేత మన దేశ వస్త్రధారణకు చిహ్నమని, తన చిన్ననాటినుండి తన తల్లి చేనేతనే వాడేదని, నేటి నుండి తను కూడా చేనత చీరలకు ప్రాధాన్యం ఇస్తానని అన్నారు. ఛాత్రోపాధ్యాయులు చేనేత వస్త్రాలు ధరించి ఐ లవ్ హ్యాండ్ లూమ్ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జె.మాధవి, పేట హరిణి, సిప సోమయాజులు తదితరులు పాల్గొన్నారు.




### తూటిపాలలో ఘనంగా చేనేత దినోత్సవం

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తూటిపాలలో ఆగష్టు 7 న ఘనంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని కొనియాడారు.



ప్రధానోపాధ్యాయులు కోసూరు రాము ఉపాధ్యాయిని సంతోషి స్థానిక ఆరోగ్య కార్యకర్త మరియు ముగ్గురు విద్యార్థులు ఈరోజు చేనేత వస్త్రాలు ధరించి పాఠశాలకు హాజరయ్యారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ సూచనల మేరకు తొమ్మిదవ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు చేనేత వస్త్రాలు ప్రాముఖ్యతను వివరించారు. నూలు వడకడము రాట్నం, దారముల ప్రాధాన్యత ను గ్రామస్తుడు శ్రీ నూకరాజు గారు విద్యార్థులకు వివరించారు. గాంధీ గారు నూలు వడకడము జీవితాంతం తాను ఖద్దరు మాత్రమే ధరించారని విద్యార్థులకు వివరించారు. అనంతరం గ్రామంలో విద్యార్థులు ఉపాధ్యాయులతో చేనేతను ప్రోత్సహిద్దాం - మన భారతీయతను మన సంస్కృతిని కాపాడుకుందాం - ఖద్దరు ధరిద్దాం వంటి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. చేనేత ప్రాధాన్యతను గ్రామస్తులకు వివరించదమైనది.




జానపద కళారూపాల పరిరక్షణకు ''ప్రపంచ జానపద దినోత్సవం'' స్పూర్తిగా మారాలి అని డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి అన్నారు. ఆంగ్లంలో ఫోక్ అనే పదాన్ని 22 ఆగస్టు 1846 తొలిసారి ఉపయోగించిన విలియం జాన్ థారుస్ అనే భాషాశాస్త్ర వేత్త స్ఫూర్తితోనే 'వరల్డ్ ఫోక్ డే'ను ఆగస్టు 22 న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా డైట్ లో ఆగస్టు 22 న ఉదయం 'ప్రపంచ జానపద దినోత్సవం'ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయన మాట్లాడుతూ ఒక సమూహంగా జీవించే వారి జీవన విధానం 'జనపదం' (ఫోక్) అని, సముహజీవనం మన గ్రామాల నుండే ప్రారంభమయినదని, అటువంటి జీవన విధానంలోనే అనేక కళలు జనపదాలుగా పుట్టాయని రవి అన్నారు. 18 వ శతాబ్దంలోనే తెలుగునాట మదరాస్ సర్వేయర్ జనరల్‌గా నియమితులైన కల్నల్ కాలిన్ మెర్గంజీ, కావలి వెంకట బొర్రయ సహకా రంతో గ్రామ వివరాల సేకరణలో భాగంగా ఆంధ్రప్రదే శ్‌లో జానపదుల జీవన విధానంపై అనేక అంశాలను వెలుగు లోకి తీసుకొచ్చార న్నారు.



19 వ శతాబ్దంలో తెలుగు వారి శిష్ట సాహిత్యాన్ని, కళా రూపాలను వెలుగులోకి తెచ్చిన వ్యక్తి సీపీ బ్రౌన్ అని అన్నారు. వీరితో పాటు అనేక మంది కావ్యకర్తలు ఆనాటి జానపద సంస్కృతులను తమ కావ్యాల్లో ప్రస్ఫుటం చేశారని, జానపద కళలను, సంస్కృతులను భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

కార్యక్రమంలో చాత్రోపాధ్యాయులు పలు జానపద గీతాలు, నృత్యాలు ప్రదర్శించారు. అధ్యాపకులు సి ఏ సోమయాజులు, జె. మాధవి, యమ్. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.






## డైట్ లో తెలుగు భాష దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం.

ఆగస్టు 29 న డైట్ లో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం కొనియాడారు ఈ సందర్భంగా అధ్యాపకులు త్రినాధ రావు జై మాధవిలు గిడుగు రామమూర్తి ధ్యాన చంద్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మాధవి మాట్లాడుతూ తెలుగు భాష విశిష్టతను అందలి ప్రాస శైలిని వివరిస్తూ మాట్లాడారు తెలుగు భాషను వినియోగించడంలో అశ్రద్ధను విడనాడాలని మాతృభాషగా తెలుగుకు అత్యంత గౌరవం ఇవ్వాలని అన్నారు శ్రీ త్రినాధ రావు మాట్లాడుతూ ధ్యాన్చంద్ క్రీడా జీవితంలో సాధించిన విజయాలను వివరిస్తూ విద్యార్థి దశలోనే క్రీడలలో రాణించాలని జీవితంలో ప్రతి విషయంలో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని అన్నారు భాషా పోటీలలో వివిధ క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

*తూటిపాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం*

మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల తూటిపాలలో ఈరోజు గిడుగు రామ్మూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు కోసూరు రాము ఉపాధ్యాయులు లోవరాజు సంతోషి నారాయణరావు మరియు విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా వేషధారణతో పాఠశాలకు వచ్చారు. విద్యార్థుల చేత ప్రత్యేకంగా కోలాటం నృత్యము చేయించారు.



తెలుగు తల్లి మరియు రైతు వేషధారణ బాగా ఆకట్టుకున్నాయి. మన ఆంధ్రుల తెలుగు భాష కమ్మని తీయని భాషను మనము అందరము మాట్లాడాలని, తెలుగులో చదువుకొని ప్రముఖులైన వారి గురించి విద్యార్థులందరికీ వివరించారు. జిల్లా లోని అనేక పతశాలల్లో తెలుగు భాష దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు,






## అంగరంగ వైభవంగా ఫేర్వెల్ డే

డైట్ లో ఉపాధ్యాయ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు, తమ భావి జీవితా నికి ఈ శిక్షణ ద్వారా మరింత మెరుగులు దిద్దుకుని సమాజానికి శతవిధాల సేవలందించాలని డైట్ ప్రిన్సిపాల్ ఎల్. సుధాకర్ అన్నారు. ఆగష్టు 23 న డైట్ కళాశాలలో 2021-23 బ్యాచ్



ఛాత్రోపాధ్యాయుల కు జరిగిన వీడ్కోలు సభలో ఆయన మాట్లాడారు. భీమిలి డైట్ కు ఎనలేని చరిత్ర ఉందని, ఇక్కడ చదివిన విద్యార్థులు అనేకులు సమున్నత స్థానాలలో ఉన్నారని గుర్తు చేశారు.

భవిష్యత్తులో అనేక ఉద్యోగ, పోటీ పరీక్షల్లో రాణించుటకు తగు కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా నూతనంగా ప్రవేశం పొందిన 2024-25 బ్యాచ్ నాకు స్వాగతం పలుకుతూ ఏ లక్ష్యంతో డైట్ లో చేరారు. ఆ లక్ష్యసాధనకు అవిరల కృషి చేయాలని, సంస్థ అధ్యాపకులు సిబ్బంది ఎల్లవేళలా ఛాత్రోపాధ్యాయులకు ప్రోత్సాహంగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఔట్గోయింగ్ విద్యార్థులు అధ్యాపకులను కృతజ్ఞతా పూర్వకంగా సత్కరించారు. కార్యక్రమంలో ఛాత్రోపాధ్యాయులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. సాంఘిక శాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి పేట హరిణి నాటి కార్యక్రమమం నిర్వహణలో చాత్రోపాధ్యాయులకు మార్గదర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, అధ్యాపకులు శ్రీమతి ఎం. మహాలక్ష్మి, శ్రీ సి.ఏ. సోమయాజులు, శ్రీమతి జె. మాధవి శ్రీ ఎస్. త్రినాధరావు, కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీమతి శిరీష తదితరులు పాల్గొన్నారు.





చంద్రయాన్-3 విక్రం ల్యాండర్ విజయవంతంగా చంద్రునిపై చేరిన సందర్భంగా భీమునిపట్నం జిల్లా విద్యా శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ ఎల్ సుధాకర్ ఆధ్వర్యంలో ఆగష్టు 23 న సాయంత్రం నిర్వహించిన విజయోత్సవాలు అంబరాన్ని దాటాయి. ఈ సందర్భంగా ఛాత్రోపాధ్యాయు లందరూ జాతీయ పతాకాలు చేబూని, జయహో భారత్, జయహో చంద్రయాన్ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి మాట్లాడుతూ ప్రపంచ గగన సాంకేతిక రంగంలో భారత్ సుస్థిర స్థానం సంపాదించిందని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీ ఎస్. త్రినాధరావు, శ్రీమతి జె. మాధవి, శ్రీమతి పి. హరిణి, శ్రీ సి. ఏ. సోమయాజులు, శ్రీమతి ఎం. మహాలక్ష్మి తదితరులు పాలొన్నారు

## మేలిమి వజ్రాలుగా మన ఆచార్యులు

అజ్ఞానమనే చీకటిని తొలగించే వాడే గురువు. మన సంస్కృతిలో, గురువుకి, చాలాగొప్పస్థానం ఉంది..మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని అన్నారు మనపెద్దలు. తల్లిదండ్రుల తరువాత అంతటి స్థానము నిచ్చి గురువుని కీర్తించారు మన వారు.'గురువు' అనే పదానికి ప్రత్యేకమైన అర్ధముంది. 'గు'అంటేచీకటి.'రు'అంటే తొలగించు అనిఅర్ధం. అజ్ఞానమనే చీకటిని తొలగించేవాడు గురువు కాబట్టి గురువు అనే పేరు స్థిరపడిపోయింది. మనం పుట్టినప్పటినుండి, జీవితంలో స్థిరపడే వరకు ప్రతి దశలోనూ, ఉపాధ్యాయుడి ముద్ర ఎంతైనా ఉంది ఉంటుంది . పాఠశాలలేనిపల్లెటూరైనా ఉండొచ్చేమోగానీ, ఉపాధ్యాయుడు లేని ఊరు మాత్రం ఉండ కూడదు. వేదాలలోదేవుళ్లకన్నా గురువుకే అగ్రతాంబూలం ఇచ్చారు. ఒక ఇంజనీర్, ఒక్క ఇంజనీరుని చేస్తాడేమో, ఒకడాక్టర్, ఇంకో డాక్టర్ని తయారు చేస్తాడేమో.. కానీ కేవలం ఒక టీచర్మాత్రమే, ఎంతోమంది డాక్టర్లని, మరెంతో మంది ఇంజనీర్లని, తన లాంటి ఉపాధ్యాయలను తయారు చేయగలడు. అందుకేనేమో వేదాలలో, గురువుకి దేవుడికన్నా అగ్రతాంబూలం ఇచ్చారు.. గురు బ్రహ్మః, గురు విష్ణుః, గురు దేవో మహేశ్వరః, గురు సాక్షాత్ పరబ్రహ్మః, తస్మైశ్రీగురవే నమః.అన్నారు పూర్వికులు.శిశువును లోకానికి పరిచయం చేసిన తొలి గురువు అమ్మ. గుండెలపై తన్నుతూ ఆటలాడే బిడ్డకు నడక నేర్పే నాన్న రెండో గురువు.ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్య బుద్ధులు అందించే ఉపాధ్యాయులు మూడోగురువు. అందుకేపెద్దలు 'మాతృదేవోభవ,పితృదేవోభవ, ఆచార్యదేవోభవ' అంటూ తల్లిదండ్రుల తర్వాత స్థానాన్నిగురువుకు కట్టబెట్టి.. సమాజంలో ఒక సమున్నత స్థానాన్నిచ్చారు. అభివృద్ధి పథంలో నడిచే ప్రతి సమాజంలో గురువుల పాత్ర తప్పక ఉంటుంది. ప్రతి మనిషీ తన జీవిత కాలంలో కుటుంబ సభ్యుల తర్వాత ఎక్కువ సమయం గడిపేది ఉపాధ్యాయులతోనే. అందుకేవారు చెప్పేదే విద్యార్థులువింటారు. ఆమాటలకే ప్రేరేపితులు ఔతారు. వారిమార్గాన్నే అనుసరిస్తారు. వారినేఅనుకరిస్తారు. చివరకువారిజీవన విధానానికే ఆకర్షితులై తనకు మార్గదర్శకులు గా భావిస్తారు. జీవితాంతం వాళ్లను గుర్తుపెట్టు కుంటారు. గురువు పాఠ్యాంశాలను బోధించడంతోనే సరిపెట్టుకోరు. ప్రపంచ గమనాన్ని అవగతం చేయడం ద్వారా విద్యార్థుల నడవడికను తీర్చిదిద్దుతారు. ఉన్నతమైన ఆశయాలను బోధిస్తారు. ఆ ఆశయ సాధన దిశగా దిశానిర్ధేశం చేస్తారు. ప్రతి గురువూ తన వ్యక్తిత్వంద్వారా విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేస్తారు. అలాంటి గురువు ఎప్పటికీ విద్యార్థుల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు. నాలుగు గోడలమధ్య పిల్లలకి పుస్తకాల్లో ఉన్న నాలుగక్షరాలు వల్లె వేయించడమే బోధనకాదు. విజ్ఞానం, వినోదం, వికాసం రంగరించి, సృజనాత్మకతను మేళవించి, పిల్లల మస్తిష్కంలో నింపే మనోవైజ్ఞానిక మహత్తర కార్యం బోధన. ఓ పక్కన చదువు నేర్పుతూనే పిల్లల్లో సాంస్కృతిక, భాషా, రాజకీయ, ప్రాపంచిక విలువలతో.. సంపూర్ణ వ్యక్తిగా తీర్చిదిద్దడానికే బోధన. పిల్లల్లో అంతర్గతంగా దాగిఉన్న శక్తులను వెలికితీయడమే బోధన. విద్యార్థులకు చరిత్ర చెప్తూ నవ్య సమాజం వైపు అడుగులు వేయించడమే బోధన. బోధన ఒకకళ. నేటి పరిస్థితుల్లో భావిసమాజ రూపశిల్పిగా ఉపాధ్యాయుల పాత్రఅత్యంత కీలకం.

సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్నిబోధిస్తాడు. కానీ మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యాయుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తినిఅందిస్తాడు. ఈమాటల్లో ఎంతో వాస్తవం ఉంది. గురువుల బోధనలోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసుకుంటారు. ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ఈ ప్రపంచంలో ఏవ్యక్తికైనా తొలి గురువు అమ్మే అయినప్పటికీ ప్రతీ ఒక్కరికి తమజీవితంలో స్ఫూర్తి నింపి, దిశానిర్దేశం చేసిన గురువంటూ ఒకరుంటారు.. వారందరూ

అజన్మాంతం చిరస్మరణీయులు. అందుకే మరి గురువులను పూజిస్తూ ఈ రోజు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపు కుంటున్నాము. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది గురువులున్నారు. అన్నెసలీవాన్, నాన్సీఎట్‌వెల్, హెలెన్‌కెల్లర్, అల్బర్ట్‌ఐన్‌స్టీన్, అరిస్టాటిల్, అయాన్‌ర్యాండ్, గెలీలియో, న్యూటన్, పైథాగార కన్ఫ్యూసియస్,సర్వేపల్లిరాధాకృష్ణన్ మొదలైనవారంతా ఎంతోమందిని తీర్చిదిద్ది మరెంతో మందికి ఆదర్శంగా నిలిచారు. దక్షిణామూర్తి, విశ్వామిత్రుడు, సాందీపుడు, పరుశురాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణాచార్య, పరమహంస మొదలైనవారి గురుకృపతో ఎంతోమంది ధన్యజీవులైనారు. భారతదేశంలోనే కాదు దేశదేశాల్లో గురువుని ఎంతోగౌరవిస్తారు. ఉపాధ్యాయులు పిల్లలలోజ్ఞానానికి విలువ ఇస్తారు. క్రమశిక్షణ మరియు పట్టుదల యొక్క విలువను బోధిస్తూ వారి లక్ష్యాలను కనుగొనడంలో మరియు పనిచేయడంలో ఒక వ్యక్తిని సులభతరం చేయడంలో ఉపాధ్యాయులు ఒకవ్యక్తి జీవితాన్ని రూపొందించడంలో ముఖ్యమైనపాత్ర పోషిస్తారు. పిల్లలవ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులుపెద్ద పాత్ర పోషిస్తారు. ఒక వ్యక్తి కలిగి ఉన్నజ్ఞానం మరియు విలువలు వారి ఉపాధ్యాయుల నుండి వస్తుంది. జీవితంలోని అన్నిదశలలో ఉపాధ్యాయుడు పౌరనికి ఎలాజీవించాలో నేర్పిస్తాడు. వ్యక్తిలోని ఉత్తమమైన వాటిని బయటకు తెస్తాడు. మంచి ఉపాధ్యాయులు ఉంటే ప్రజలు తమ జీవితంలో ఎల్లప్పుడూ మంచిగానేఉంటారు. విద్యార్థులతో సఖ్యతగా మెలగగల మంచిఉపాధ్యాయుడు లభించడం శుభపరిణామం. ఈ సమాజమునకు ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి సంబంధించిన ముఖ్యమైన విలువలను తెలియజేస్తారు. ప్రతి విద్యార్థికి ఒకేవిధమైన అభ్యాసన సామర్థ్యం ఉండదని గురువులు ఐన ఉపాధ్యాయులకు తెలుసు కాబట్టి, పాఠశాలలో పాఠాలను ప్రారంభించే ముందు వారు ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని జాగ్రత్తగా అంచనా వేస్తారు. ఉపాధ్యాయుడు జ్ఞానం, అదృష్టం మరియు అద్భుతమైన సంభాషణకర్త. అట్టిఉపాధ్యాయులు నుండి సమాజం చాలా నేర్చుకోవచ్చు. గురువు అనేది బోధించే వ్యక్తికి సంబంధించిన పదం. ప్రపంచంలో అత్యంత ముఖ్యమైన వ్యక్తిగురువు. ఉపాధ్యాయుడులేకుంటే విద్యార్థి అసంపూర్ణుడు. ఒకవిద్యార్థి ఎక్కువ సమయం పాఠశాలలో గడుపుతాడు. కాబట్టి వారిజీవితమంతా వారి ఉపాధ్యాయుని చేతిలో ఉంటుంది..ఉపాధ్యాయులు మన సమాజంలో ముఖ్యమైనభాగం. ఆ ఉపాధ్యాయులు దేశం అభివృద్ధి చెందడానికి మరియు అభివృద్ధిచెం దేలా చేయటానికి ప్రజలను విద్యావంతులను చేస్తాడు. సిద్ధాంతాలను వ్యాప్తిచేస్తాడు. మంచిఉపాధ్యాయుడు ఎప్పుడూ తన విద్యార్థులు బాగారాణించాలని కోరుకుంటాడు. భవిష్యత్తులో దేశం ఎంతదూరం వెళ్లాలనే బాధ్యత ఉపాధ్యాయులదే కాబట్టి, విద్యార్థులకు మంచి జీవితాన్ని ఎలాగడపాలో చెబుతాడు. మరియు సరైనమార్గాన్ని చూపిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు మంచిగురువుగా,తత్వవేత్తగా,మార్గదర్శిగా,స్నేహితునిగా,అన్నింటికంటే ముఖ్యంగా పిల్లలకు తల్లిదండ్రులుగా ఉంటారు. మంచి గురువులు లేకపోతే మనం జీవితంలో ఎప్పటికీ బాగుపడలేము. విద్యార్థుల పురోగతికి పరిపూర్ణముగా ఉపాధ్యాయుడు బాధ్యత వహిస్తాడు కాబట్టి ఉపాధ్యాయులు మనజీవితానికి చాలా అవసరం. జీవితానికి, మరియు విద్య కోర్సులకు అవసరమైన జ్ఞానం యొక్క దృఢమైన పునాదిని నిర్మించడంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారు. జీవితంలో ముఖ్యమైన నిర్ణయాలు, లేదా ఇతర ముఖ్యమైన పనులను పూర్తిచేయడానికి అవసరమైనప్పుడు మనం పాఠశాలలో నేర్చుకున్నవాటిలో చాలా వరకు ఉపయోగపడతాయి. ఒకమంచి ఉపాధ్యాయుడు తరగతిగదిలో మరియు వెలుపల మంచి గురువుగా ఉండవచ్చు, జీవితంలోని ప్రతికోణంలో మార్గనిర్దేశం చేయవచ్చు. విద్యార్థులజ్ఞానం, సామర్థ్యం లేదా సత్ప్రవర్తన సంపాదించడానికి సహాయపడే వ్యక్తిగా గురువు ఉంటాడు. కన్‌ఫ్యూసియస్ పుట్టినరోజైన ఆగస్టు 27న చైనీయులు ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుతారు. తొలిసారిగా ప్రైవేటు పాఠశాలను ప్రారంభించిన గొప్ప వ్యక్తిగా కనుఫ్యూసియస్ పేరును చెబుతారు. ఈయన విద్యార్థులకు సొంతగా పాఠాలు కూడా చెప్పేవారు. అంతేకాదు తత్వవేత్తగా పేరుపొందిన కన్‌ఫ్యూసియస్ అనేక విలువైన పుస్తకాలు కూడా రాశారు. అంధులకు, బధిరులకు, మూగవారికి వారధిగా వికలాంగుల సారథిగా పేరుపొందిన హెలెన్ కిల్లర్ ఎందరెందరికో స్ఫూర్తినిచ్చారు. హెలన్ కెల్లర్‌కు విద్యాబుద్ధులు నేర్పిన ఘనత అన్నా సలీవాన్‌దే. ఆ తర్వాత హెలెన్ ఎంతో సాధించింది. మహా వక్తగా, విశేష మానసిక శక్తిగా ఎదిగిందంటే దానికి కారణం తను విద్యాబుద్ధులు నేర్చుకోవడమే. ఉపాధ్యాయులను జ్ఞానానికి అతిపెద్ద వనరుగా పరిగణిస్తారు. ప్రతి వ్యక్తి జీవితంలో గురువుకు ముఖ్యమైన స్థానం ఉంటుంది. పూర్వంనుంచి నేటివరకు సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేకస్థానం కల్పించారు. ఈఉపాధ్యాయులు ఎందరో మహానుభావులకు బోధించి, తమ లక్ష్యానికి తీసుకెళ్లారు. ఉత్తమ ఉపాధ్యాయుడు ప్రత్యేకమైనకొన్ని లక్షణాలు కలిగిఉంటాడు. ప్రజ్ఞ, సామర్థ్యం, ప్రవర్తన, సత్ ప్రవర్తన, ఉత్తేజపరిచేబోధన, ప్రావీణ్యము, ఫలితాలు, వ్యక్తిగత సంబంధాలు విమర్శల స్వీకరణ ఆచారయోగ్యమైన సలహా, ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనే సంసిద్ధత కలిగిఉండి తన దగ్గర విద్యను, అభ్యసించే వారిలో అవసరమైనదిద్దు బాట్లుచేస్తాడు. అనగా వ్యక్తిగత దిద్దుబాటు, శారీరకదిద్దుబాటు, మానసికదిద్దుబాటు సామాజికదిద్దుబాటు, వృత్తిలో దిద్దుబాటు ఆర్థికదిద్దుబాటు కలుగజేస్తాడు. మరియు విద్యార్థులకు బోధించవలసిన మానవతావిలువలు. సామాజికస్పృహ. పర్యావరణ పరిరక్షణ. విలువులుబోధిస్తాడు. విద్యార్థులలోఅంతర్గత, బహిర్గత వికాసంలు అనగా శారీరక వికాసం, సామాజిక వికాసం ఆలోచనావికాసము, భావవికాసం, ప్రవర్తనావికాసం,మేధోవికాసం కలుగజేసి ఉత్తమవిద్యార్థులుగా తీర్చిదిద్దుతాడు. విద్యార్థుల్లో విలువైనాసద్గుణాలు• విశ్వాసం,స్వాతంత్ర్యం స్వయంకృషి, మంచిఅలవాట్లు,ప్రజ్ఞ, అభిమానం, క్రమశిక్షణ, సంతృప్తి అలవర్చుతాడు. ఒక ఉపాధ్యాయుడి పాత్రసంస్కృతుల మధ్యమారుతూ ఉండవచ్చు. ఉపాధ్యాయులు అక్షరాస్యత సంఖ్యాశాస్త్రం, హస్తకళ లేదా వృత్తి శిక్షణ, కళలు, మతం, పౌరసత్వం, సమాజ పాత్రలు లేదా జీవిత నైపుణ్యాలలో తమ బోధనను అందించవచ్చు. సంప్రదాయ బోధనా విధుల్లో, అంగీకరించిన పాఠ్యాంశాల ప్రకారం పాఠాలను తయారు చేయడం, పాఠాలు చెప్పడం, విద్యార్థి పురోగతిని అంచనా వేయడం వంటివి ఉండొచ్చు.ఐతే గొప్ప పనులు చేసే మహనీయులే గొప్ప నాయకులు కాదు. గొప్ప పనులు చేసే వారిని తయారుచేసేవాడే గొప్ప లీడర్ అవుతాడు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు లీడర్‌గా మారి తన ఫిలాసఫీని, తన ఆదర్శాలను విద్యార్థుల ముందు పెట్టి వారిని గొప్ప ఆవిష్కర్తలుగా తయారుచేస్తాడు. ఉపాధ్యాయుడు 'లీడర్'గా మారాలంటే తన ఫిలాసఫీకి ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. 'నేనెందుకు చదువు చెప్పుతున్నాన'నే ప్రశ్న వేసుకోవాలి. గొప్ప విద్యార్థులు తయారుకావాలనే కోరిక అతడిలో వ్యక్తం కావాలి. గొప్ప అవకాశాలు, గొప్ప నైపుణ్యాలు నా విద్యార్థులకు రావాలనే ఆకాంక్ష ఉపాధ్యాయుని పని వల్ల కలగాలి. వ్యక్తిగా కాకుండా

ఒక జట్టుగా ఎదగాలనే లక్ష్యం దిశగా ఉపాధ్యాయుడు పయనం సాగించాలి. తరగతి గది ఉద్యోగం చేసే క్షేత్రం మాత్రమే కాదు, సమాజ నిర్మాణంలో అదొక సోపానమనే భావన కలగాలి. తరగతి గదిలో ఉండే ప్రతి విద్యార్థి తనలో దాగి వున్న అద్భుతమైన ప్రతిభను సామూహిక కార్యక్రమంలో ప్రదర్శించే స్థాయికి టీచర్ తీసుకురావాలి,తీసుకువెళ్తాడు పోటీతత్వంతో కాదు, సామూహికమైన టీమ్ స్పిరిట్‌గా మార్చే ప్రయత్నంగా చేయాలి, చేస్తాడు. జయమైనా, అపజయమైనా కానీ అది వ్యక్తులది కాదు, తప్పులు జరగవచ్చు. తప్పులను సమర్థించుకోవడం కన్నా సవరించుకోవటంలోనే గొప్పతనముంటుంది. ఉపాధ్యాయుడు తను మాట్లాడినదానికన్నా వినటానికి ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి. శిక్షకుడు అనే భావనకు బదులుగా తరగతిలో తాను భాగస్వామిననే భావన కలిగి ఉంటాడు. తన గతం కన్నా, వర్తమాన శైలినే ప్రధానమను కుంటాడు. నేను అనేదాని కన్నా మనం అనే భావనతోనే తరగతి గదికి నాయకత్వం వహిస్తాడు.నాయకత్వం గొప్ప కళ. తన వ్యక్తిగత ప్రొజెక్షన్ కన్నా తన విద్యార్థుల, తరగతి గది ప్రొజెక్షన్ ముఖ్యలక్షణం అనుకుంటాడు. ఉపాధ్యాయుని శైలి పని కన్నా ఫలితంకన్నా ఏవిధంగా చేసినా ఉన్న ప్రాసెస్ప్రధానం. అదే ఉపాధ్యాయుణ్ణి తీర్చిదిద్దుతుంది. ఉపాధ్యాయుడు విద్యార్థులతో సమావేశం కాగానే విద్యా కార్యక్రమం ఆరంభం కాదు. మొదట ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించుకుంటాడు. కొత్త భావాలను, ఆలోచనలను ప్రేరేపించి భావనలను కలిగించుకోగలిగితేనే తరగతి గది ఉభయులకూ శక్తిని కలిగిస్తుంది. తరగతి గది అంటే నాలుగు గోడలు కావు. ఒక శుద్ధమైన జీవన శైలిగల ప్రదేశమది. తరగతి గది ఉపాధ్యాయుల, విద్యార్థుల ఆలోచనా విధానాన్ని ఎలివేట్ చేస్తుంది. ఆ ఆలోచనలే తరగతి గది. అది సరిహద్దులను కూడా విస్తరింపజేస్తుంది. బుద్ధుడు గయలో కూర్చొని ప్రవచనాలు చేయలేదు. తరగతి గది విస్తీర్ణాన్ని బుద్ధుడు పెంచుతూ పోయాడు కాబట్టే బౌద్ధమతం శ్రీలంక, జపాన్, ఐలాండ్, చైనా వరకూ విస్తరించగలిగింది. గురుశిష్యుల సైన్యమన్నది ఇతర ప్రాంతాలను, దేశాలను ఆక్రమించుకోవటానికి కాదు. తమ ఆధిపత్యాన్ని పెంచుకోవటానికి కాదు. ఆ ఇద్దరి సంయోగం వల్ల జ్ఞానం పరిధి పెరిగింది . ఆనాడూ ఈనాడూ గురుశిష్యుల సంబంధం జ్ఞానతాళ్ళతోనే కట్టుబడి విస్తరిస్తుంది. తరగతి గదిలో జరిగే విషయాలు, చర్చలు క్రమంగా విద్యార్థుల ఆలోచనలను పెంచుతుంది. తరగతి విస్తీర్ణం అవుతున్న కొద్ది ఎసెస్‌మెంట్ కూడా మారుతూ ఉంటుంది. వ్యాసుడు మొదట వేటగాడు. కానీ పరిణతి చెంది బ్రహ్మసూత్రాలు రాశాడు. సంచారమే కొత్త జ్ఞానాన్ని సృష్టించి కొత్త జ్ఞాన జలపాతాలను ప్రవహింపచేస్తుంది. ఒక ప్రాంతం, ఒక దేశం చరిత్రను తెలుసుకోవాలన్నా, కొత్త చరిత్రకు రచన చేయాలన్నా రచయిత సంచారం చేయక తప్పదు. తరగతి గదికి సెలవులు ఉండవు. తరగతి గది నిరంతరం ప్రవహించే ప్రవాహం. ఎక్కడ శ్రేష్ఠమైన భావాలు, నూతన ఆలోచనలు మొలకెత్తుతాయో అదే- తరగతి గది. యాభై ఏళ్ళ కిందటి పాఠశాల విద్యకు ప్రస్తుతం ఉన్న పాఠశాల విద్యకు చాలా తేడా ఏర్పడింది. ఆ తేడా ఏంటంటే. మార్కులు, ర్యాంకులకు మధ్య ఎక్కువ ప్రాధాన్యత ఉండటం. తల్లిదండ్రులు పిల్లల చదువుల విషయంలో ఎక్కువ కలుగజేసుకోవటం, ఎక్కువ మార్కులు వస్తే ఎక్కువ నాలెడ్జ్ ఉందని సమాజం మొత్తం భావించే పరిస్థితి ఉండటం. ఇదే ప్రస్ఫుటంగా కనిపించే తేడా. దానికి ఎన్నోకారణాలుఉండొచ్చు. విద్యారంగంలో ప్రైవేటీకరణ వల్ల చాలా మార్పులు సంభవించాయి. మార్కులు ర్యాంకుల పట్ల క్రేజ్ పెరగడం, పిల్లలు సొంతంగా ఆలోచించే పరిస్థితి లేకపోవడం వంటివి ముఖ్యమైనవి. ప్రైవేటీకరణ వల్ల టీచర్ ఉద్యోగాలు పెరిగాయ్. ఏ రంగంలోనైనా ప్రైవేటీకరణ వల్ల కలిగే ఇబ్బందులు విద్యా రంగంలో కూడా ఉన్నాయి.ఇక వేగంగా పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంవిద్యా రంగంలో కూడా చొచ్చుకు పోయింది. ఇది కంప్యూటర్ యుగం. ఇప్పుడు ప్రతి పాఠశాలలో కంప్యూటర్లు ఒక భాగం. శాస్త్రీయంగా చూస్తే ప్రాథమిక స్థాయిలో కంప్యూటర్ల వల్ల నష్టమే గాని లాభం పెద్దగా లేదు. ప్రాథమిక స్థాయి నుంచే సాంకేతికత పిల్లవాడి జీవితంలో భాగం అయితే జరిగే నష్టాలులో మొదటిది, స్వయంగా ఏ పనైనా చేయగలిగేవి , స్వయంగా విషయపరిజ్ఞానం పెంచుకోగల సామర్థ్యాలు తగ్గిపోతాయి. చిన్న వయసు నుంచే డిపెండెన్సీ ఎక్కువ అవుతుంది. అయితే టెక్నాలజీని రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. జాగ్రత్తగా వాడితే మంచిదే. అయితే ఉపాధ్యాయులు కూడా టెక్నాలజీని ఒడిసి పట్టుకోవాలి. అది కొంచెం కష్టమే. కానీ రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పినట్లు " **A student is a student till he is a student, but a Teacher is a student forever"** అన్న విషయం గుర్తు పెట్టుకుని తనని తాను టెక్నాలజీకి అనుగుణంగా మార్చుకోగలిగితే కొంతవరకు మంచిదే.ఇక 21 వ శతాబ్దపు ఉపాధ్యాయుడు ఎలా ఉండాలన్నది ఒకసారి చూద్దాం. **"Technology has changed the way we view the role of contemporary teacher, from transmitter of knowledge to navigator or 21 century skills"** "సాంకేతిక పరిజ్ఞానం సమకాలీన ఉపాధ్యాయుడిని పరిజ్ఞానాన్ని అందించే భాండాగారం కాకుండా, 21వ శతాబ్దపు నైపుణ్యాల వైపుకి పిల్లలను నడిపించే మార్గ దర్శకుడిగా మార్చేసింది"ఈ శతాబ్దపు ఉపాధ్యాయుడికి కావాల్సిన అర్హతలు ఇలా ఉండే అవకాశం ఉంది. "నీతివంతమైన, బాధ్యతాయుతమైన, తెలివైన, భావి నాయకులను ప్రభావితం చేయగలిగిన నేర్పు కలిగి, అనంతమైన ఓర్పు సహానుభూతి, నిరంతరం నేర్చుకోవాలన్న తపన, అనంతమైన శక్తి, వినోదంతో కూడిన మార్గనిర్దేశకత్వం" చేయగలిగే సామర్థ్యం కలిగి ఉండే అర్హతలు కలిగి ఉండాలి. ప్రతి గురువు తప్పని సరిగా కాలంతో బాటు మారుతూ ఉండాలి. బోధన విధానంలో మార్పులు ఆహ్వానించాలి. అనుగుణముగా సాంకేతికను నేర్చు కోవాలి,అములు పరచాలి. ఎందుకు అంటే రానున్న సంవత్సరాల్లో సాంకేతికతలు పెద్దపెట్టున అభివృద్ధి అవుతాయి. కృత్రిమ మేధ, ఐఓటీ (ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్), డిజిటల్ సాధనాలు, ఆగ్మెంటెడ్ రియాలిటీ, వర్చువల్ రియాలిటీ, బ్లాక్ చైన్ టెక్నాలజీ వంటివి విద్యారంగాన్ని రాజ్యమేలనున్నాయి. కంప్యూటర్ ధారాళత, డిజిటల్ అక్షరాస్యత, మార్పునకు అనుసరణీయత, సమస్యా పరిష్కారంలో నేర్పరితనం, అధిక ఐక్యూ ఇవి ఉపాధ్యాయులు తమ వృత్తిలో రాణించడానికి తప్పనిసరి. వృత్యంతర శిక్షణ అవకాశాలను ఉపాధ్యాయులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు.

*... నలమహారాజు, IEDSS ప్రత్యేక ఉపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వీరనారాయణం, వడ్డాది మాడుగుల మండలం, అనకాపల్లి జిల్లా.*




***Chandrayan-1***

Chandrayaan-1 was the first Indian lunar probe under the Chandrayaan programme. It was launched by the Indian Space Research Organisation (ISRO) in October 2008, and operated until August 2009. The mission included a lunar orbiter and an impactor. India launched the spacecraft using a PSLV-XL rocket on 22 October 2008 at 00:52 UTC from Satish Dhawan Space Centre, at Sriharikota, Andhra Pradesh. The mission was a major boost to India's space program,[8] as India researched and developed indigenous technology to explore the Moon.] The vehicle was inserted into lunar orbit on 8 November 2008.

On 14 November 2008, the Moon Impact Probe separated from the Chandrayaan orbiter at 14:36 UTC and struck the south pole in a controlled manner. With this mission, ISRO became the fifth national space agency to reach the lunar surface. Other nations whose national space agencies to have done so prior were the former Soviet Union in 1959, the United States in 1962, Japan in 1993,and ESA member states in 2006.

The probe hit near the crater Shackleton at 15:01 UTC. The location of impact was named Jawahar Point.

The estimated cost for the project was ₹386 crore.

It was intended to survey the lunar surface over a two-year period, to produce a complete map of the chemical composition at the surface and three-dimensional topography. The polar regions are of special interest as they might contain water ice. Among its many achievements was the discovery of widespread presence of water molecules in lunar soil.

After almost a year, the orbiter started experiencing several technical issues including failure of the star tracker and poor thermal shielding; Chandrayaan-1 stopped communicating at about 20:00 UTC on 28 August 2009, shortly after which the ISRO officially declared that the mission was over. Chandrayaan-1 operated for 312 days as opposed to the intended two years; however the mission achieved most of its scientific objectives including detecting presence of Lunar water.

On 2 July 2016, NASA used ground-based radar systems to relocate Chandrayaan-1 in its lunar orbit, almost seven years after it shut down. Repeated observations over the next three months allowed a precise determination of its orbit which varies between 150 and 270 km (93 and 168 mi) in altitude every two years.



***Chandrayan-2***

Chandrayaan-2 is the second lunar exploration mission developed by the Indian Space Research Organisation (ISRO), after Chandrayaan-1. It consists of a lunar orbiter, a lander, and the *Pragyan* rover, all of which were developed in India. The main scientific objective is to map and study the variations in lunar surface composition, as well as the location and abundance of lunar water.

The spacecraft was launched from the second launch pad at the Satish Dhawan Space Centre in Andhra Pradesh on 22 July 2019 at 09:13:12 UTC by a LVM3-M1 rocket. The craft reached the Moon's orbit on 20 August 2019 and began orbital positioning manoeuvres for the landing of the *Vikram* lander. The lander and the rover were scheduled to land on the near side of the Moon, in the south polar region at a latitude of about 70° south on 6 September 2019.

However, the lander crashed when it deviated from its intended trajectory while attempting to land on 6 September 2019. According to a failure analysis report submitted to ISRO, the crash was caused by a software glitch. ISRO is re-attempting a landing with Chandrayaan-3 which was launched on 14 July 2023 and is expected to land near the lunar south pole region on 23 August 2023.

Vikram lander mounted on top of orbiter inside cleanroom

***Chandrayan-3***

Chandrayaan-3 is the third and most recent lunar Indian Space Research exploration mission under the Chandrayaan programme of ISRO. It consists of a lander named Vikram and a rover named *Pragyan* similar to Chandrayaan-2, but does not have an orbiter. Its propulsion module behaves like a communication relay satellite. The propulsion module carries the

lander and rover configuration until the spacecraft is in a 100-kilometre (62 mi) lunar orbit.

Following Chandrayaan-2, where a last-minute glitch in the landing guidance software led to the lander crashing after entering lunar orbit, another lunar mission was proposed.

The launch of Chandrayaan-3 took place on 14 July 2023, at 2:35 pm IST. The lander and rover are scheduled to land near the lunar south pole region on 23 August 2023.



Chandrayaan-3 Integrated Module in clean room

ISRO has set three main objectives for the Chandrayaan-3 mission, which include:


Getting a lander to land safely and softly on the surface of the Moon.

Observing and demonstrating the rover's loitering capabilities on the Moon.

In-site observation & conducting experiments on the materials available on the lunar surface to better understand composition of the Moon.


Design

Chandrayaan-3 comprises three main components:




Integrated module

Propulsion Module: The propulsion module will carry the lander and rover configuration till 100 km lunar orbit. It is a box-like structure with one large solar panel mounted on one side and a large cylinder on top (the Intermodular Adapter Cone) that acts as a mounting structure for the lander.



Propulsion module

Vikram Lander: The lander and rover's names have been taken from the last mission Chandrayaan-2. The lander is named after Dr Vikram A Sarabhai, the father of the Indian Space Programme. It is designed to function for one lunar day, which is 14 days on the Earth and comes with a number of sensors to ensure a safe touchdown. It weighs about 1,749 kg including the rover. It is built to have side-mounted solar panels, which can generate 738 W power and will be engaged in exploring the lunar south pole.

The lander is responsible for the soft landing on the Moon. It is also box-shaped, with four landing legs and four landing thrusters of 800 newtons each. It will be carrying the rover and various scientific instruments to perform in-site analysis.




Lander

Pragyan Rover:

The robotic vehicle is named as 'Pragyan', which translates to 'wisdom' in Sanskrit. The six-wheeled vehicle has instruments configured with payloads to provide data related to the Moon's surface. The Chandrayaan-3 rover is expected to make a number of important scientific discoveries, including: The composition of the lunar surface. The presence of water ice in the lunar soil. The history of lunar impacts

The evolution of the Moon's atmosphere.



Rover

In conclusion, the successful landing of Chandrayaan-3 on the Moon's surface marks a defining moment in India's journey of space exploration. This achievement showcases the nation's scientific prowess, determination, and unwavering commitment to pushing the boundaries of human knowledge. The mission's success not only adds a new chapter to India's space history but also propels the country into a new era of possibilities and advancements in space technology.

As we look to the future with anticipation, it's clear that India's exploration of the cosmos is far from over. With upcoming missions like Aditya-L1, Gaganyaan abort mission demonstration, Chandrayaan-4, and ambitious plans for Mars and Venus exploration, the path ahead is paved with exciting opportunities to further expand our understanding of the universe. Chandrayaan-3's triumphant landing signifies that the sky is not the limit for India's ambitions—it's a stepping stone to reach even greater heights in the vast expanse of space.

# C.C.R.T. శిక్షణ లో భీమిలి డైట్ అధ్యాపకుడు శ్రీ త్రినాధ రావు

సిసిఆర్టి న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా డైట్ అధ్యాపకుల 479 వ శిక్షణా కార్యక్రమంలో ఆగస్టు ఒకటి నుండి పన్నెండో తేది వరకు న్యూఢిల్లీలో ద్వారకానగర్ లో గల సిసిఆర్టి ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భీమునిపట్నం డైట్ నుండి అధ్యాపకులు శ్రీ సారిపల్లి త్రినాధ రావు పాల్గొన్నారు.



ఈ శిక్షణ కార్యక్రమంలో ప్రతి రోజు ఒక ప్రత్యేకత అతిధితో భారతదేశ సంస్కృతి, విలువలపై ఉపన్యాసం తో పాటు దేశంలో వివిధ ప్రాంతాల సంస్కృతి సంప్రదాయాలు, కళలు, నృత్యాలు, వివిధ వస్త్రధారణ, ఆహారపు అలవాట్లు, ఆటలు, పాటలు, గేయాలు, కథలు, చిత్రవర్ణాలలో శిల్పకళ ప్రాధాన్యతలు మొదలగు అంశాలతో పాటు దేశంలో గుర్తించిన వివిధ మాన్యుమెంట్లు గూర్చి వివరాలను విశదీకరించడం జరిగింది.



శిక్షణలో పాల్గొన్న 69 అధ్యాపకులను దేశ రాజధాని లోని వివిధ కట్టడాలు, మ్యూజియం లను సందర్శింప జేశారు. అధ్యాపకులు సిసిఆర్టి బృందం తో రాష్ట్రపతి భవన్ సందర్శించి, గౌరవనీయ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము గారి సందేశాన్ని విని రాష్ట్రపతి భవన్ లో విందులో పాల్గొనడం జరిగింది. చివరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు కళలు నృత్యాలు ప్రదర్శనలను విశాఖపట్నం విజయనగరం, గుంటూరు, ప్రకాశం జిల్లాల డైట్ ల నుండి హాజరైన అధ్యాపకులు ప్రదర్శించడం జరిగింది. అదేవిధంగా 24 రాష్ట్రాల నుండి హాజరైన డైట్ అధ్యాపకులు తమ రాష్ట్ర సంప్రదాయాలను ప్రదర్శించారు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందున సిసిఆర్టి డైరెక్టర్ గారు పత్రాన్ని అధ్యాపకులకు అందజేశారు.



## అదేమిటో !!!

*సేకరణ.. పప్పు వరలక్ష్మి, హిందీ టీచర్, జి.ప.ఉ. పాఠశాల, జి.కోడూరు.*

ఎక్కడైతే గోక్కోలేమో అక్కడే దురద ఎక్కువ వేస్తుంది ! అదేమిటో !!!

చక్కగా వేడి కాఫీ తెచ్చుకుని, పేపర్ పక్కన పెట్టుకుని తాగుదాము అనుకునేటప్పుడే, ఈ చంటాడు, "అమ్మా! అయ్యింది !" అంటూ బాత్ రూమ్ లో నుండి పిలుస్తాడు అదేమిటో !!!

ఇంట్లో ఏదన్నా వస్తువు శుభ్రం చేస్తున్నప్పుడు, చేతులకు గ్రీజు, మసీ అంటుకున్నప్పుడే ... ముక్కు దురద పెడుతుంది, అప్పుడే బాత్ రూమ్ కి అర్జంటు అవుతుంది ! అదేమిటో !!!

కుర్చీ ఎక్కి, ఫ్యాన్ నట్టు బిగిస్తున్నప్పుడే, అది కాస్తా చేతిలో నుండి జారి మంచం కిందకో, బీరువా కిందకో పోతుంది ! అదేమిటో !!!

మనం ఏదో ఒక పిచ్చిపని చేస్తున్నపుడే అందరి కళ్ళల్లోనూ పడిపోతాము ! అదేమిటో !!!

రాంగ్ నెంబర్ నొక్కినప్పుడు బిజీ టోను ఎప్పుడూ రాదు, అవతలి వాళ్ళు ఎత్తి తీరుతారు ! అదేమిటో !!!

టైరులో గాలి పోయి, "ఆఫీసుకి లేటు అయ్యిందండి" అని చెప్పిన మర్నాడే టైరు బరస్ట్ అవుతుంది ! అదేమిటో !!!

క్యూలో ఈ లైన్ కన్నా ఆ లైను బాగా కదులుతోంది, అని మనం లైను మారిన వెంటనే... వదిలిపెట్టిన లైను వేగంగా కదులుతూ ఉంటుంది. అదేమిటో !!!

సరిగ్గా షాంపూతో తల అంటుకుంటున్నప్పుడే ఫోన్ మోగి ఛస్తుంది !* అదేమిటో !!!

ఏ వ్యక్తితో మాట్లాడుతూ ఎవరి కంటా పడకూడదు అనుకుంటామో, అప్పుడే మనకు తెలిసినవాళ్ళు అందరూ మనల్ని పలకరిస్తూ ఉంటారు ! అదేమిటో !!!

ఈ మిషను పని చెయ్యడంలేదు' అని మనం నిరూపిద్దాం అనుకున్నపుడే అది పనిచేస్తుంది ! అదేమిటో !!!

సినిమాహాల్లో చివ్వరి సీటు వాళ్ళు ఆఖర్న వచ్చి, మధ్యలో రెండుసార్లు బయటకు వెళ్ళి, చివర్లో ముందు వెళ్లిపోవాలి అనుకుంటారు ! అదేమిటో ?

డాక్టర్ గారి అప్పాయింట్మెంట్ దొరకి, ఆయన దగ్గరకి వెళ్ళగానే...జబ్బు లక్షణం ఒక్కటీ లేకుండా తగ్గిపోతుంది !






ఒకటి రెండు తరగతులు బోధించు ఉపాధ్యాయులకు నిర్వహించే 60 రోజుల సర్టిఫికెట్ కోర్సు 'జ్ఞాన ప్రకాష్' అమలు లో భాగంగా జిల్లా రిసోర్స్ పర్సన్ లకు ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం జోనల్ స్థాయిలో ఐదు జిల్లాలకు విశాఖపట్నం లోని నరవ నందలి బెహార పాలిటెక్నిక్ కళాశాల నందు ఆగస్టు 28 వ తేదీ నుండి సెప్టెంబర్ 2 వరకు జరిగింది.



సోమవారం శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జోన్ 1 రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి జ్యోతి కుమారి మాట్లాడుతూ, సాల్ట్ ప్రాజెక్టులో భాగంగా అమలులో ఫౌండేషన్ స్థాయి విద్యార్థులకు తగు సామర్థ్యాలు, నైపుణ్యాలు సాధించే ఉద్దేశంతో ఫౌండేషన్ లెటర్స్ మరియు న్యూమరసులు పాఠశాలలో ప్రాక్టికల్గా శిక్షణ నిర్వహిస్తున్నామని డిఆర్పిలందరూ నైపుణ్యం పొంది శిక్షణను విజయవంతం



చేయాలని కోరారు. విశాఖపట్నం జిల్లా విద్యాశాఖ అధికారిని శ్రీమతి ఎల్. చంద్రకళ గారు మాట్లాడుతూ రెసిడెన్షియల్ స్థాయిలో జరిగే శిక్షణలో 300 మంది ఉపాధ్యాయులు పాల్గొని అన్ని తరగతులు పాల్గొని నైపుణ్యం పొందాలని అన్నారు. డైట్ ప్రిన్సిపల్ శ్రీ ఎల్. సుధాకర్ మాట్లాడుతూ ఈ శిక్షణ రెండు విడతలను కలిపేసి ఒకే విడతగా శిక్షణ ఇస్తున్నందున అత్యధిక డిఆర్పిలు బెహరా పాలిటెక్నిక్ లో శిక్షణ పొందుతున్నారని, తరగతులు మరియు వసతి సౌకర్యం



సరిపోయే విధంగా కల్పించబడుతుందని, ఈ సౌకర్యాలు వినియోగించుకొని క్రమశిక్షణతో శిక్షణను విజయవంతం చేయాలని అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టుకు ఆర్డినేటర్ శ్రీ బి. శ్రీనివాసరావు గారు, బెహార విద్య సంస్థల డైరెక్టర్ శ్రీ చైతన్య గారు, రాష్ట్ర పరిశీలకుడు శ్రీ వెంకటరమణ గారు, డైట్ వైస్ ప్రిన్సిపాల్ గొట్టేటి రవి, 5 జిల్లాలకు చెందిన కేఆర్పీలు



పాల్గొన్నారు. ఆరు రోజుల శిక్షణ కొరకు ముందుగానే రాష్ట్ర కార్యాలయం నుంచి సరఫరా చేయబడిన స్మార్ట్ టీవీలను ఆరు తరగతులు గదులలో ఇన్స్టాల్ చేయడం



జరిగింది. ఒక్కో తరగతికి ముగ్గురు చొప్పున కీ రిసోర్స్ పర్సన్లు ఆడియో విజువల్, కృత్యాధార, ఇంటరాక్టివ్ పద్ధతులలో శిక్షణను



నిర్వహించారు. మూడవ రోజు విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్రీమతి ఉషా రాణి గారు, విశాఖ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి వెంకటలక్ష్మి గారు జిల్లా విద్యా శాఖాధికారి శ్రీమతి చంద్రకళ గారెతో కలిసి శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి తరగతి గదిలో జరుగుతున్నకార్యక్రమాలను పరిశీలించి టిచర్లతో మాట్లాడారు.



విజయనగరం, శ్రీకాకుళం, మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల నుంచి 280 మంది జిల్లా రిసోర్స్ పర్సన్లు, 15 మంది రిసోర్స్ పర్సన్లు హాజరయ్యారు.



శిక్షణ కార్యక్రమం చివరి రోజు విజయనగరం జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ బి. లింగేశ్వర రెడ్డి గారు శిక్షణ కేంద్రాన్ని సందర్శించి, ప్రతి



తరగతిలో శిక్షకులతో మాట్లాడారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఉపాధ్యాయులు వీటిని



పాఠశాల స్థాయిలో విజయవంతంగా అమలు చేయాలని, దీనికై తగువిధంగా కార్యాచరణను, బోధన సామాగ్రిని తయారు చేసుకోవాలని అన్నారు. ఆయనతోపాటు అడవివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ పైడిరాజు ఉన్నారు. ఇదే శిక్షణా కార్యక్రమంలో గురువారం నుంచి



మూడు రోజులపాటు రోజుకి ఒక గంట చొప్పున హార్ట్ ఫుల్ ఇన్స్టిట్యూట్ కు చెందిన ట్రైనర్స్ జ్యోతి కుమార్ మరియు సూర్యనారాయణలు ధ్యానము యోగ అంశాలపై పై మూడు రోజుల శిక్షణను నిర్వహించారు. శనివారం సాయంత్రం జరిగిన ముగింపు కార్యక్రమంలో ఆర్జెడి శ్రీమతి యమ్. జ్యోతి కుమారి గారు ఏపీసి శ్రీ బి.



శ్రీనివాసరావు గారు డైట్ ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. సుధాకర్ గారు మన్యం జిల్లా సమగ్ర శిక్ష ఏఎస్ఓ శ్రీ రామకృష్ణ, ప్రథం స్వచంద సంస్థ కోఆర్డినేటర్లు చందన, శ్రీనివాస్, అశోక్, అనురాధ పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.





















Student Teachers of 2021-23 Batch

# భీమిలి డైట్ సమాచార స్రవంతి


పత్రిక పై మీ అభిప్రాయాలు పంపవలసిన చిరునామా:

ప్రిన్సిపాల్,
ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణా సంస్థ,
భీమునిపట్నం,
విశాఖపట్నం జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 531163


**PRIVATE CIRCULATION ONLY**